

నేటి దర్శిని తెలుగు దిన పత్రిక లో
ప్రకటనల కోసం సంప్రదించగలరు.
సెల్ : 94920 33365

WWW.NETIDARSHINI.COM

# నేటి దర్శిని

RNI NO: TGTEL/25/A0471

తెలుగు దిన పత్రిక

సత్య శోధనే మా లక్ష్యం...

రంగారెడ్డి బుధవారం 3-06-2026 సంపుటి: 02 సంచిక : 33 వెల: 2 రూ పేజీలు :08 సంపాదకులు: కట్ట హిమ పావని

Ranga Reddy Wednesday, 3-06-2026 Volume :02 Issue: 33 RS: 2 Pages:08 Editor : Katta HimaPavani



Contact Number
9059328777

- టీజీపీఎస్సీ ద్వారా విడుదల చేస్తాం
- జాబ్ నోటిఫికేషన్ల జారీ నిరంతర ప్రక్రియ
- న్యాయపరమైన సమస్యలు లేకుండా భర్తీ
- నిరుపేదల సొంతింటి కల సాకారం చేస్తాం
- అద్దె ఇళ్ల బాధల నుంచి విముక్తి చేస్తాం
- సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం
- విజన్-2047 లక్ష్యం దిశగా ముందుకు..
- కాళోజీ స్ఫూర్తితో అధికారం చేపట్టాం
- నాటి నుంచి రాష్ట్ర హితంకై శ్రమిస్తున్నాం
- రాచరికం, పెత్తనాన్ని సమాజం సహించదు
- నలుగురి చేతిలో ఉండే పెత్తనం కాదు
- ప్రజాకాంక్షలు నెరవేర్చే ప్రజా ప్రభుత్వం
- రుణమాఫీతో రైతులను రుణ విముక్తి చేశాం
- తొలి ఏడాదిలోనే రూ.22 వేల కోట్లు జమ
- తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణానికి కృషి
- సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం చిత్తశుద్ధి
- కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేస్తాం
- మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దుతాం
- మహిళా సంఘాలకు సున్నా వడ్డీ రుణాలు
- రాష్ట్ర మహిళ దేశ పారిశ్రామికరంగంలో కీలకం
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి
- ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ విషెస్
- ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో నిర్వహణ
- అమరవీరుల స్థూపానికి నివాళి అర్పించిన సీఎం

# తెలంగాణ కోటి రత్నాలవీణ

67 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేశాం

## త్వరలోనే జాబ్ నోటిఫికేషన్లు విడుదల

కాళోజీ స్ఫూర్తితో అధికారం చేపట్టాం

**హైదరాబాద్, జూన్ 2 (నేటి దర్శిని)**
తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా నిరుద్యోగ యువతకు సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. త్వరలోనే పలు జాబ్ నోటిషికేషన్లను టీజీపీఎస్సీ విడుదల చేస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమానికి, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఇక్కడ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో వైభవంగా నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీఎం... రాచరికాన్ని, పెత్తనాన్ని తెలంగాణ సమాజం ఎప్పటికీ సహించదన్నారు. ప్రత్యేక తెలంగాణ కల సాకారం చేసిన నాటి ప్రధాని మన్మోహన్ సింగ్, కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీలకు ఈ సందర్భంగా ప్రత్యేకధన్యవాదాలు తెలియజేశారు. -మిగతా 2 లో









## భారత్‌లో ఎబోలా టెన్షన్..

- ఒక కొత్త స్ట్రెయిన్ వేగంగా వ్యాప్తి
- అప్రమత్తమైన భారత ప్రభుత్వం

2 లో



## బీజేపీకి సింగం అన్నామలై గుడ్‌బై!

- తదుపరి కొత్త పార్టీ ఏర్పాటుపై దృష్టి
- సొంత పార్టీతో ఉపఎన్నికల్లో పోటీ!!

2 లో

# జనసేన పుట్టిందే తెలంగాణలో

## అందుకే ఇక్కడి ఎన్నికల్లో పోటీ చేస్తుంది



- ఇంకెంత కాలం ఆంధ్రావాళ్లను తిడతారు
- తెలంగాణ గడ్డపై నుంచే పోరాటం పుణికి పుచ్చుకున్నా
- తెలంగాణ అంటే గౌరవంతోనే కొండగట్టుకు కోట్ల విరాళం
- తెలంగాణను వ్యతిరేకించిన వారే ఎమ్మెల్యేలుగా ఉన్నారు
- తెలంగాణకు ద్రోహం జరిగితే గొంతు లేపేది జనసేనే
- తెలంగాణపై తనకున్న ప్రేమ రాజకీయాలకు అతీతం
- ఎవరి తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదు
- మీడియా సమావేశంలో జనసేనాని పవన్ కళ్యాణ్ స్పష్టీకరణ

**హైదరాబాద్, జూన్ 2 (నేటి దర్శిని)**
తెలంగాణలో జనసేన పార్టీ ఉంటుందని ఆ పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రకటించారు. తెలంగాణలో పోటీ చేస్తామని ఆయన కుండ బద్దలు కొట్టారు. మంగళవారం జూబ్లీహిల్స్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో పవన్ కల్యాణ్ మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. దేశంలో అంతర్భాగం తెలంగాణ అని స్పష్టం చేశారు. తెలంగాణను వ్యతిరేకించిన వారే.. పదవుల్లో ఉన్నారని.. ఎమ్మెల్యేలు అయ్యారని పవన్ కల్యాణ్ వివరించారు. తెలంగాణ అంటే గౌరవం ఉంది కనుకే కొండగట్టు ఆలయానికి -మిగతా 2 లో



## పశ్చిమ ఆసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు

- మరోసారి తీవ్రస్థాయికి ఉద్రిక్తతలు
- కొలిక్కిరాని దౌత్యపరమైన ప్రయత్నాలు
- చర్చలు నిలిపేస్తున్నామని ఇరాన్ ప్రకటన
- 'హార్ముజ్' జలసంధిని పూర్తిగా మూసివేత!!

**న్యూఢిల్లీ,**
పశ్చిమ ఆసియా (మిడిల్ ఈస్ట్)లో ఉద్రిక్తతలు మరోసారి తీవ్రస్థాయికి చేరుకున్నాయి. లెబనాన్‌లో ఇజ్రాయెల్ తన సైనిక చర్యలను మరింత విస్తృతం చేయడాన్ని నిరసిస్తూ.. అమెరికాతో మధ్యవర్తుల ద్వారా జరుగుతున్న దౌత్యపరమైన చర్చలను ఇరాన్ సోమవారం రద్దు చేసుకుంది. ఈ మేరకు ఇరాన్ అధికారిక వార్తా సంస్థ 'తస్నీమ్' ఒక ప్రకటన విడుదల చేసింది. పశ్చిమ ఆసియాలో యుద్ధాన్ని ముగించడానికి జరుగుతున్న దౌత్యపరమైన ప్రయత్నాలు పూర్తిగా స్తంభించిపోవడంతో ఇరాన్ చర్చల బృందం ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు సదరు వార్తా సంస్థ పేర్కొంది. ఈ చర్చల నిలిపివేతపై ఇరాన్ ప్రతినిధులు స్పందిస్తూ.. "లెబనాన్‌లో ఇజ్రాయెల్ నిరంతరం సాగిస్తున్న అకృత్యాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నాం. కాల్పుల విరమణ ఒప్పందానికి లెబనాన్ అంశం ఒక ముఖ్యమైన ముందస్తు షరతు. కానీ ఇప్పుడు లెబనాన్‌తో సహా అన్ని రంగాలలోనూ ఈ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇజ్రాయెల్ ఉల్లంఘించింది. అందుకే మధ్యవర్తుల ద్వారా అమెరికాతో జరుపుతున్న చర్చలను, పత్రాల మార్పిడిని ఇరాన్ బృందం తాత్కాలికంగా నిలిపివేస్తోంది" అని తస్నీమ్ నివేదించింది.ఆక్రమిత ప్రాంతాల నుండి -మిగతా 2 లో

## కర్నాటక సిఎంగా నేడు శివకుమార్ ప్రమాణం



- ఆయనతో పాటు మరో పదిమంది మంత్రులకు అవకాశం
- లోక్‌భవన్‌లో సాయంత్రం 4గంటలకు ప్రమాణ కార్యక్రమం
- రాహుల్ సహా పలువురు కాంగ్రెస్ నేతల హాజరు

**బెంగళూరు**
కర్ణాటక ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత డీకే శివకుమార్ 3న బుధవారం ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఆయనతో పాటు మరో 10 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్టు పార్టీ వర్గాల సమాచారం. ఢిల్లీలో కాంగ్రెస్ అధిష్ఠానంతో డీకే శివకుమార్, ఆపద్ధర్మ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మంగళవారంనాడు చర్చలు జరిపిన అనంతరం తొలివిడత క్యాబినెట్ కూర్పునకు సంబంధించిన కసరత్తు పూర్తయినట్టు చెబుతున్నారు. కొద్ది రోజుల వ్యవధిలోనే మంత్రివర్గ విస్తరణ కూడా ఉంటుందని ఆ వర్గాలు తెలిపాయి. బెంగళూరులోని లోక్ భవన్‌లో బుధవారం సాయంత్రం 4.05 గంటలకు ప్రమాణస్వీకార కార్యక్రమం ఉంటుంది. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, పలువురు సీనియర్ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. డీకే శివకుమార్‌తో పాటు ప్రమాణస్వీకారం చేసేవారిలో..కేజే జార్జ్, జి.పరమేశ్వర, రామలింగా రెడ్డి, కృష్ణ బైరేగౌడ, యూటీ ఖదర్, మల్లనగౌడ బసనగౌడ పాటిల్, సతీష్ జార్కిహోళి, ప్రియాంక్ ఖర్గే, యతీంద్ర సిద్ధరామయ్య, లక్ష్మీ బెబ్బాల్కర్‌లు ఉన్నారు.పరిమిత అతిథుల సమక్షంలో నిరాడంబరంగా ఈ కార్యక్రమం నిర్వహించాలనుకుంటున్నట్లు శివుమార్ తెలిపారు. పార్టీ కార్యకర్తగా ప్రస్థానాన్ని మొదలుపెట్టిన తాను సీఎం స్థాయికి ఎదగడం వెనక గాంధీ కుటుంబం ఉందని డీకే శివకుమార్ పేర్కొన్నారు. ఒక యువ కార్యకర్తగా తనలోని సామర్థ్యాన్ని దివంగత పీఎం రాజీవ్ గాంధీ గుర్తించారని అన్నారు. జీవితాన్ని ఏవిధంగా -మిగతా 2 లో

## ఇది మా అయ్య జాగీరే నీ అయ్య జాగీరు కాదు



- కొండగట్టుకు పైసలు నీ జేబుల నుంచి ఇచ్చినవా?
- నువ్వో పేమెంట్ ఆర్టిస్టువి
- బీజేపీ కోసమో, బీఆర్ఎస్ కోసమో ప్యాకేజీ తీసుకొని మాట్లాడుతున్నవ్
- గెలుకుతానంటే ఊరుకోం
- అమిత్ షా కోసమే మధ్యమధ్యలో ఇంగ్లీష్‌లో మాట్లాడుతున్నడు
- నీ ప్యాకేజీ నెలకు 50 కోట్లని బయట టాక్
- పవన్ కళ్యాణ్‌పై విరుచుకుపడిన మంత్రి పొన్నం, ఎమ్మెల్యే అనిరుధ్

2 లో

# రాష్ట్రంలో కాంగ్రెస్‌కు తిరుగులేదు

## తమతో పోటీకి దిగే ప్రత్యర్థులే లేరు

- రాష్ట్ర అభివృద్ధికి కేబినేట్ జట్టుగా పనిచేస్తోంది
- తామంతా నూరుశాతం చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం
- ధాన్యం సేకరణ వైఫల్యం మమ్మాటికీ బిజెపిదే
- మీడియతో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క

**ఖమ్మం జూన్ 2 (నేటి దర్శిని)**
ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)పై మీడియా దృష్టి పెట్టాలని.. ఓట్లు గల్లంతు కాకుండా చూసుకోవాలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ప్రతి ఒక్కరూ సర్ మ్యాపింగ్‌పై దృష్టి పెట్టాలన్నారు. తెలంగాణ అవతరణ వేడుకల అనంతరం ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యర్థులే లేరని వ్యాఖ్యానించారు. 'రైతు వ్యతిరేక పార్టీ భాజపానే. పని చేసే పార్టీలకు ప్రచారం అవసరం లేదు. అసెంబ్లీ, ఎంపీ, -మిగతా 2 లో



# పశ్చిమ ఆసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు

మొదటి తరువాయి

ఇజ్రాయెల్ దళాలు పూర్తిగా వెనక్కి వెళ్లాలని, అలాగే గాజా, లెబనాన్‌లలో సైనిక చర్యలను పూర్తిగా నిలిపివేయాలనే తమ డిమాండ్లు నెరవేరే వరకు అమెరికాతో దౌత్యపరమైన చర్చలను తిరిగి ప్రారంభించే ప్రసక్తే లేదని ఇరాన్ స్పష్టం చేసింది. ఈ నిర్ణయానికి కొద్దిసేపటి ముందే ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాక్చీ సోషల్ మీడియా వేదికగా అమెరికా, ఇజ్రాయెల్‌లను హెచ్చరించారు. లెబనాన్‌లో ఉద్రిక్తతలు పెంచడం అంటే.. అమెరికాతో కుదిరిన విస్తృత కాల్పుల విరమణ నిబంధనలను ఉల్లంఘించడమే అవుతుందని ఆయన స్పష్టం చేశారు. "ఇరాన్–అమెరికా మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం అనేది నిస్సందేహంగా లెబనాన్‌తో సహా అన్ని రంగాలకు వర్తిస్తుంది. ఏదైనా ఒక రంగంలో దీనిని ఉల్లంఘిస్తే, అది అన్ని వైపులా ఉల్లంఘించినట్లే అవుతుంది. దీనివల్ల వచ్చే పరిణామాలకు అమెరికా, ఇజ్రాయెల్ దేశాలే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది." అని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాక్చీ పేర్కొన్నారు. అమెరికాతో దౌత్య సంబంధాలు తెంచుకోవడంతో పాటు, ఇరాన్ తన కూటమి దేశాలతో కలిసి అంతర్జాతీయంగా అత్యంత కీలకమైన 'స్ట్రెయిట్ ఆఫ్ హార్ముజ్'ను పూర్తిగా స్తంభించిపోయేలా చేయడానికి కార్యాచరణ సిద్ధం చేసినట్లు ప్రకటించింది. దీనితో పాటు ఎర్రసముద్రంలోని 'బాబ్ ఎల్ మండేబ్'జలసంధి లోనూ ఇతర వ్యూహాత్మక పంథాలను అస్త్రాలుగా మార్చి, ఇజ్రాయెల్ మరియు దానికి మద్దతు ఇస్తున్న దేశాలను ఆర్థికంగా, సైనికంగా 'శిక్షించాలని' ఇరాన్ కూటమి నిర్ణయించింది. గాజా, లెబనాన్‌లలో ఇజ్రాయెల్ క్రూరమైన ఆర్మీ ఆపరేషన్లను తక్షణమే ఆపాలని, లేదంటే ఈ ప్రతిఘటన మరింత తీవ్రంగా ఉంటుందని ఇరాన్ పట్టుబడుతోంది. ఈ పరిణామాల వల్ల అంతర్జాతీయ చమురు సరఫరాకు మరియు ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# భారత్‌లో ఎబోలా టెన్షన్..

**ఒక కొత్త స్ట్రెయిన్ వేగంగా వ్యాప్తి**

**అప్రమత్తమైన భారత ప్రభుత్వం**

**న్యూఢిల్లీ,**



కాంగో, ఉగాండా తదితర ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వ్యాధి వేగంగా విస్తరిస్తున్న తరుణంలో భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. ఎబోలాలోని అత్యంత ప్రమాదకరమైన 'బుండిబుగ్యో' స్ట్రెయిన్ వేగంగా వ్యాపిస్తుండటంతో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తాజా గైడ్‌లైన్స్ జారీ చేసింది. ముఖ్యంగా డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఉగాండా, దక్షిణ సుడాన్ దేశాలకు అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు పెట్టుకోవద్దని భారతీయులను కోరినట్లు ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో అధికారిక ప్రకటన ద్వారా చెప్పింది. తాజా పరిస్థితులపై ప్రపంచ ఆరోగ్య సంస్థ తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. మే 17, 2026న ఈ ఎబోలా వ్యాప్తిని 'పబ్లిక్ హెల్త్ ఎమర్జెన్సీ ఆఫ్ ఇంటర్నేషనల్ కన్సర్న్' గా ప్రకటించింది. అలాగే ఆఫ్రికా సీడీసీ సైతం దీనిని ఖండాంతర భద్రతా ముప్పుగా పరిగణించిందని 'ద హిందూ' పత్రిక తన నివేదికలో తెలిపింది. ఈ ప్రమాదకర పరిణామాలను దృష్టిలో ఉంచుకుని మే చివరి వారంలో కేంద్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టింది. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించి, విమానాశ్రయాల్లో పటిష్టమైన స్క్రీనింగ్, నిఘా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. దేశంలో ఇప్పటివరకు ఎబోలా (బుండిబుగ్యో స్ట్రెయిన్) కేసులు ఏవీ నమోదు కాలేదనీ, ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ముందస్తు జాగ్రత్తగా అన్ని అంతర్జాతీయ విమానాశ్రయాల్లో విదేశాల నుంచి వచ్చే ప్రయాణికులకు థర్మల్ స్క్రీనింగ్ తప్పనిసరి చేశారు. గత 21 రోజుల్లో ఎబోలా ప్రభావిత దేశాల నుంచి నేరుగా వచ్చిన వారు లేదా ఆ దేశాల మీదుగా ప్రయాణించి వచ్చిన వారు కచ్చితంగా స్వీయ నిర్బంధంలో ఉండాలని కేంద్ర ఆరోగ్య శాఖ గట్టిగా సూచించింది. ఒకవేళ ఆ ప్రయాణికులలో అకస్మాత్తుగా జ్వరం, తీవ్రమైన తలనొప్పి, కండరాల నొప్పి, వాంతులు, విరేచనాలు, లేదా శరీరంలో ఎక్కడినుంచైనా అకారణంగా రక్తస్రావం కావడం వంటి లక్షణాలు కనిపిస్తే తక్షణమే స్థానిక ఆరోగ్య అధికారులకు సమాచారం అందించాలి. సాయం కోసం వెంటనే కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ '1075' కు కాల్ చేయాలని విజ్ఞప్తి చేసింది. సకాలంలో వైద్య సహాయం పొందడం ద్వారా బాధితుల ప్రాణాలను కాపాడుకోవడమే కాకుండా, ఇతరులకు వ్యాధి సోకకుండా నిరోధించవచ్చని ది హిందూ రిపోర్ట్ చేసింది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కేంద్రం స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ పంపింది. ఆసుపత్రులలో ప్రత్యేక ఐసోలేషన్ వార్డులు, పరీక్షల కోసం ల్యాబొరేటరీలను ఎప్పుడూ సిద్ధంగా ఉంచాలని.. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ), నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు అందాయి. విమానాశ్రయంలో ఎవరైనా అనుమానిత రోగులు గుర్తిస్తే వెంటనే వారిని ప్రత్యేక అంబులెన్సుల ద్వారా ఐసోలేషన్ సెంటర్లకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు.

# బీజేపీకి సింగం అన్నామలై గుడ్‌బై!

**తదుపరి కొత్త పార్టీ ఏర్పాటుపై దృష్టి**

**సొంత పార్టీతో ఉపఎన్నికల్లో పోటీ!!**



కోయంబత్తూరు,

: తమిళనాడు రాజకీయాల్లో సంచలన మార్పు చోటుచేసుకుంది. దేశవ్యాప్తంగా ఎంతో క్రేజ్ సంపాదించుకున్న ఐపీఎస్ మాజీ అధికారి, తమిళనాడు బీజేపీ మాజీ అధ్యక్షుడు కే. అన్నామలై ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఢిల్లీలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, జాతీయ ప్రధాన కార్యదర్శి బి.ఎల్. సంతోష్‌లను కలిసి తన 5 పేజీల రాజీనామా లేఖను సమర్పించారు. కొద్ది రోజులుగా అన్నామలై తదుపరి అడుగులపై సాగుతున్న ఉత్కంఠకు ఈ నిర్ణయంతో తెరపడింది. గత ఆరేళ్లుగా తమిళనాట బీజేపీకి 'స్టార్' ఇమేజ్ తెచ్చిన అన్నామలై, తాజాగా పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌ను కలిసి రాజీనామా లేఖను అందజేశారు. ఐదు పేజీల సుదీర్ఘ లేఖలో ఆయన పార్టీ కేంద్ర నాయకత్వంతో తనకు ఉన్న వ్యూహాత్మక విభేదాలను స్పష్టంగా ప్రస్తావించినట్లు తమిళ మీడియా వర్గాలు చెబుతున్నాయి. ప్రత్యేకించి ఇటీవలి శాసనసభ ఎన్నికల్లో ఏఐఏడీఎంకే తో పొత్తు పెట్టుకోవాలన్న ఢిల్లీ పెద్దల నిర్ణయంపై ఆయన తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. బీజేపీ స్వతంత్రంగా ఎదగాలని తాను కోరుకుంటే, అధిష్టానం మాత్రం ద్రావిడ పార్టీలపై ఆధారపడటాన్ని ఆయన జీర్ణించుకోలేకపోయారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక, సీట్ల కేటాయింపులో అన్నామలై అభిప్రాయాలను కేంద్ర నాయకత్వం పక్కన పెట్టింది. తనకు కేవలం ఆరు స్థానాల బాధ్యతలు మాత్రమే అప్పగించడంపై ఆయన తీవ్ర అసంతృప్తి చెందారు. ఫలితంగా జరిగిన ఎన్నికల్లో బీజేపీ కేవలం ఒక్క స్థానానికే పరిమితం కావడం, పార్టీ ఘోర పరాజయం పాలుకావడంతో అన్నామలై వాదన నిజమైంది. బీజేపీలో తనకు తగినంత స్వేచ్ఛ, భవిష్యత్తు లేవని భావించిన ఆయన, సుదీర్ఘ చర్చల అనంతరం కమలం గూటి నుంచి బయటకు రావడమే ఉత్తమమని భావించారు. అన్నామలై రాజకీయాల నుంచి తప్పుకోవడం లేదు, పైగా మరింత దూకుడు పెంచబోతున్నారు.

# కర్నాటక సీఎంగా నేడు శివకుమార్ ప్రమాణం

మొదటి తరువాయి

ప్రజా సేవకు అంకితం చేయాలి, ప్రజల హక్కుల కోసం ఎలా పోరాడాలి అనే ఎన్నో విషయాలపై తనకు మార్గదర్శనం చేశారన్నారు. రాజకీయ జీవితం క్లిష్ట దశల్లో ఉన్నప్పుడు సోనియాగాంధీ అందించిన మద్దతే తనను ముందుకు నడిపిందన్నారు. రాహుల్ గాంధీ నుంచి ప్రజాస్వామ్య విలువలు, అన్యాయాన్ని వ్యతిరేకించే వైఖరిని నేర్చుకున్నానని పేర్కొన్నారు. నిజమైన నాయకులు కేవలం విజయాలు సాధించిన సమయాల్లోనే అండగా నిలబడరని.. అత్యంత కష్ట సమయాల్లోనూ పక్కనే ఉంటారని అన్నారు. ఇదిలావుంటే ముఖ్యమంత్రి పదవికి సిద్ధరామయ్య రాజీనామా చేసినా సీఎం బంగ్లాలోనే ఆయన నివాసం ఉండనున్నట్లు తెలుస్తోంది. కర్ణాటకలో సీఎంగా ఎన్నికైన వారికి అధికారిక బంగ్లా అయిన 'కావేరి'ని నివాసంగా కేటాయిస్తారు. అయితే సిద్ధూ–డీకేల మధ్య ఒప్పందం ప్రకారం సిద్ధరామయ్య సీఎం పదవికి రాజీనామా చేసినప్పటికీ 2028 సంవత్సరం వరకు కావేరి బంగ్లాలోనే ఉండనున్నారు. ఈ క్రమంలో నూతన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్న డీకేకు వేరే అధికారిక నివాసం ఏర్పాటుచేయడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. అప్పటివరకు డీకే తన ప్రైవేటు నివాసంలోనే ఉంటూ అధికారిక కార్యకలాపాలు నిర్వహిస్తారని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

# తెలంగాణ మా అయ్య జాగీరే

**హైదరాబాద్,**

తెలంగాణ మీ అయ్య జాగీరా అంటూ ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఘాటుగా స్పందించారు. అవును తెలంగాణ మా అయ్య జాగీరే.. తెలంగాణ ప్రజల అయ్య జాగీరేనంటూ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇది మా అయ్య జాగీరేనని, మా తెలంగాణ ప్రజల నాలుగు కోట్ల ప్రజల అయ్య జాగీరేనని, నీ అయ్య జాగీరు కాదని గుర్తు పెట్టుకోమని వ్యాఖ్యానించారు. చనిపోయిన తెలంగాణ కళాకారుడు గద్దర్‌కు క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. గద్దర్‌కు కారు కొనిచ్చానని చెప్పారని, చనిపోయిన వారి గురించి మాట్లాడడమే అప్రస్తుతమని వ్యాఖ్యానించారు. పవన్ కళ్యాణ్ అహంకారమేంటో తెలంగాణలోని దళిత వర్గాలు ఆలోచన చేయాలని అన్నారు.

# తెలంగాణ కోటి రత్నాలవీణ

మొదటి తరువాయి

ఈ వేడుకలలో భాగంగా విధుల్లో ఉత్తమ సేవలు అందించిన పలువురు పోలీసు అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా విశిష్టసేవా పురస్కారాలను ప్రదానం చేశారు. "పుట్టుక నీది, చావు నీది.. బతుకంతా దేశానిది" అన్న ప్రజాకవి కాళోజీ నారాయణరావు మాటలను సీఎం రేవంత్ రెడ్డి స్మరించుకున్నారు. కాళోజీ స్ఫూర్తితోనే తాము అధికారం చేపట్టిన నాటి నుంచి రాష్ట్ర ప్రజల హితం కోసం నిరంతరం శ్రమిస్తున్నామని, తమది ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రభుత్వం అన్నారు. గత 30 నెలల తమ పాలనలో ప్రజా సంకల్పాన్ని నిజం చేయడంలో విజయవంతం అయినట్లు పేర్కొన్నారు. తెలంగాణ విజన్–2047 లక్ష్యాన్ని సాధించే దిశగా అడుగులు వేస్తున్నామని.. రాబోయే రోజుల్లో రాష్ట్ర రైతులను వ్యవసాయ పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతామని ఈ వేదికగా హామీ ఇచ్చారు. ఎలాంటి న్యాయపరమైన సమస్యలు లేకుండా, అత్యంత పారదర్శకంగా ఇప్పటివరకు 67 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. ఈ సందర్భంగా నిరుద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త అందించారు. ఈ నెలలోనే టీజీపీఎస్సీ ద్వారా ఇంజినీరింగ్, పీసీబీ, అటవీశాఖ, టౌన్‌ప్లానింగ్, విద్యాశాఖల్లో ఖాళీలకు ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేస్తామని ప్రకటించారు. ఉద్యోగాల నోటిఫికేషన్ల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, విద్యా రంగంలో భాగంగా ఇప్పటికే 1,362 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ–ప్రైమరీ క్లాసులు ప్రారంభించామన్నారు. ఈ ఏడాది నుంచి అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉదయం బ్రేక్‌ఫాస్ట్ అందిస్తున్నామని, త్వరలోనే జూనియర్ కాలేజీల విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు. పేదలకు సొంతింటి కలను సాకారం చేయడం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అద్దె ఇళ్ల బాధలు, కష్టాల నుండి పేదలకు విముక్తి కలిగించేందుకు గత 13 నెలల కాలంలో 1.25 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించగా, ఇందుకోసం రూ.22 వేల కోట్లు ఖర్చు చేశామని ఆయన తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మరో 3.50 లక్షల ఇళ్లను మంజూరు చేయగా, ఈసారి క్యూఆర్ పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తామని చెప్పారు. కొత్త రేషన్‌కార్డులను కూడా పంపిణీ చేసి ప్రజల సమస్యలకు పరిష్కారం చూపామన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ఈ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందని సీఎం వెల్లడించారు. ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రాచరికాన్ని, పెత్తనాన్ని తెలంగాణ సమాజం సహించదన్న రేవంత్, ప్రభుత్వం అంటే నలుగురి చేతిలో ఉండే పెత్తనం కాదని స్పష్టం చేశారు. తమది ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే ప్రజా



ప్రభుత్వమన్న సీఎం, గత 30 నెలల్లో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంలో విజయవంతం అయ్యామన్నారు. తెలంగాణ విజన్–2047 లక్ష్యం సాధించే దిశగా వెళు_న్నామని స్పష్టం చేశారు. రైతులను వ్యవసాయ పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పేలా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం తెలిపారు. జలయజ్ఞంలో చేపట్టిన ప్రాజెక్టులు పదేళ్లకు పైగా పెండింగ్‌లో ఉన్నాయని, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణానికి మళ్లీ కృషి చేస్తున్నామని చెప్పారు. రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిందని సీఎం ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. ఒకేసారి రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తి చేశామని సీఎం తెలిపారు. తొలి ఏడాదిలోనే రైతుల ఖాతాల్లో రూ.22 వేల కోట్లు జమ చేసినట్లు చెప్పారు. రైతుల పంటలు చివరి గింజ వరకు కొనేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బు రూ.11,300 కోట్లు జమ చేశామని తెలిపారు. మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు ప్రణాళికలు వేస్తున్నట్లు రేవంత్? రెడ్డి తెలిపారు. మహిళా సంఘాలకు రూ.60 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలు ఇచ్చామని చెప్పారు. తెలంగాణ మహిళ దేశ పారిశ్రామికరంగంలో కీలకంగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలు రూ.10 వేల కోట్లు ఆదా చేసుకున్నారన్న ముఖ్యమంత్రి, 53.90 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని గుర్తుచేశారు. రెండున్నరేళ్లలో ప్రజల ఆశలు, ఆశయాలను నెరవేర్చడంలో విజయం సాధించాం. రాష్ట్రంలో రైతుల్ని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే దిశగా అడుగులు వేస్తున్నాం. గత ప్రభుత్వం లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిపోయింది. మరమ్మతులు చేయించే భారం ప్రభుత్వంపై పడింది. ఉద్యోగాల భర్తీ ప్రక్రియను విజయవంతంగా చేపట్టాం. రికార్డు సమయంలో 67,763 పోస్టులను భర్తీ చేశాం. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ద్వారా విద్యా వ్యవస్థ మరి బలోపేతం కానుంది. పేదలను అద్దె బాధలనుంచి విముక్తి చేయాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు.

కాగా.. తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరిగాయి. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. సీఎం రేవంత్ రెడ్డి ముందుగా అసెంబ్లీ సమీపంలోని గన్‌పార్క్ వద్ద అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. అనంతరం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాల్లో సంబంధిత మంత్రులు జాతీయ జెండా ఆవిష్కరించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాత్రి వేళల్లో హైదరాబాద్‌లోని సచివాలయం, అసెంబ్లీ భవనాలను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఖమ్మంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ తొలి విడతలో 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి, రూ.22 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. 53.90 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని గుర్తుచేశారు. హనుమకొండలో అమరవీరుల స్థూపానికి రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వద్ద నివాళి అర్పించి జెండాను ఆవిష్కరించారు. నల్గొండ క్లాక్ టవర్ కూడలి వద్ద అమరవీరుల స్థూపానికి రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నివాళి అర్పించారు. తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాంతాచారి విగ్రహానికి పుష్పాలతో నివాళి అర్పించారు. అనంతరం పోలీసు పరేడ్ మైదానంలో జాతీయపతాకావిష్కరణ చేశారు. నల్గొండలోని కలెక్టరేట్?లో ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్నారు. అమరవీరుల త్యాగ ఫలితమే మన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రమని తెలిపారు. తెలంగాణ చరిత్ర గురించి మాట్లాడాలంటే నల్గొండ ప్రస్తావన లేకుండా ఒక్క పేజీ కూడా ముందుకు సాగదన్నారు. నల్గొండ కేవలం జిల్లా కాదని విప్లవాల పురిటి గడ్డ, అన్యాయంపై తిరగబడ్డ వీరుల అడ్డా అని వెంకట్?రెడ్డి చెప్పారు. నా భూమి జోలికొస్తే ఆ భూమిలోనే నీ గోరి కడతాం అని దొరల గుండెల్లో వణుకు పుట్టించిందన్నారు. నల్గొండ గడ్డ మన పిల్లలు లాఠీ దెబ్బలు తింటే, శ్రీకాంతాచారి తన ప్రాణాన్ని త్యాగం చేస్తుంటే చూస్తూ ఊరుకోలేదని అన్నారు. తానేప్పుడూ పదవుల కోసం ఆశపడలేదని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్ష నెరవేరకపోతే ఈ పదవులు ఎందుకని నాడు మంత్రి పదవిని విసిరికొట్టి ఉద్యమంలోకి దిగిన చరిత్ర తనదన్నారు.

# జనసేన పుట్టిందే తెలంగాణలో

మొదటి తరువాయి

కోట్ల రూపాయిలు విరాళంగా ఇచ్చామన్నారు. మీ తాటాకు చప్పుళ్లకు జనసేన పార్టీ భయపడదన్నారు. భయపడేవాడినే అయితే పార్టీ పెడతానా? అని ప్రశ్నించారు. తెలంగాణకు ద్రోహం జరిగితే మొట్టమొదట గొంతులేపేది జనసేన పార్టీనే అని స్పష్టం చేశారు. ఏం చేసినా ఓట్ల కోసం కాదు.. తనకు తెలంగాణపై ప్రేమ, మమకారం ఉన్నాయన్నారు. గుంటూరులో టీఆర్ఎస్ కార్యాలయం పెడితే స్వాగతించామని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు.. ఇక్కడ ఏమైనా చేస్తే తాను సీఎం అయిపోతానా? అని పవన్ కళ్యాణ్ ప్రశ్నించారు. తెలంగాణను తానెప్పుడు అవమానించానని ఆయన స్థానిక నేతలను ప్రశ్నించారు. తన పీక కోసినా కూడా భయపడేది లేదన్నారు. తనకు రెచ్చగొట్టడం ఇష్టం లేదని తెలిపారు. తనను ఎన్ని తిట్టినా పట్టించుకోనన్నారు. తెలంగాణలో ఉపాధి లేకపోతే తాను కారణమా? అని రాజకీయ పార్టీల నాయకులను ఆయన సూటిగా నిలదీశారు. మద్రాస్‌లో ఉన్న చిత్రపరిశ్రమ ఇక్కడికి ఎలా వచ్చిందన్నారు. ఆంధ్రా వాళ్లను తిడుతుంటే వాళ్లు ఇక్కడెలా ఉంటారన్నారు. ఇంకెంతకాలం ఆంధ్రావాళ్లను తిడుతూ కాలక్షేపం చేస్తారంటూ తెలంగాణలోని నాయకులకు ఆయన సూటిగా ప్రశ్నించారు. సడెన్‌గా ఇక్కడికి రావొద్దంటే ఎలా అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణలో ఏపీ కాంట్రాక్టర్లు బాగానే ఉన్నారన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై తనకు గౌరవం ఉందన్నారు. తాను చెరువును కబ్జా చేశానని కొందరు అంటున్నారని.. అలా చేస్తే తనను ఇక్కడ ఉండనిస్తారా? అని ఆయన సూటిగా నిలదీశారు. తన ఫామ్‌హౌస్ కబ్జా అని తేలిస్తే.. దానిని రాష్ట్ర ప్రభుత్వానికే రాసిస్తానన్నారు. గద్దర్‌తో తనకు చాలా సాన్నిహిత్యం ఉందని గుర్తు చేసుకున్నారు. రాజకీయాల్లోకి రాకముందే తనకు గద్దర్ తెలుసునన్నారు. గద్దర్ ఒంట్లో బుల్లెట్లు దిగినప్పుడు ఎందుకు మాట్లాడలేదని రాజకీయ పార్టీల నేతలను పవన్ కళ్యాణ్ సూటిగా ప్రశ్నించారు. గద్దర్ తమ పార్టీ కార్యాలయానికి వచ్చేవారని గుర్తు చేశారు. గద్దర్ బతికున్నప్పుడు మీరంతా ఎక్కడున్నారు? అంటూ తనను ప్రశ్నిస్తున్న నేతలకు పవన్ కళ్యాణ్ చురకలంటించారు. తెలంగాణ పోరాట స్ఫూర్తితో ఉత్తేజం పొందామని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

తెలంగాణపై తనకున్న ప్రేమ రాజకీయాలకు అతీతమైనదన్నారు. తెలంగాణపై తనకు కొత్తగా వచ్చిన ప్రేమ కాదని పేర్కొన్నారు. 13వ ఏట అడుగుపెడుతున్న తెలంగాణకు శుభాకాంక్షలు తెలిపారు. లక్ష మందికిపైగా జనసేన నాయకులు, సైనికులు ఉన్న.. తెలంగాణలో కేడర్ తరఫున ప్రజలకు శుభాకాంక్షలు చెప్పారు. తెలంగాణలో జనసేన పార్టీ పుట్టిందని గుర్తు చేశారు. ఇక్కడి నాయకులంతా 2007–08 నుంచి.. అప్పటి యువరాజ్యంలో సభ్యులని వివరించారు. తెలంగాణ నలుమూలలా పెరిగిన వాడిని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. తెలంగాణ బాగుండాలనే ఎప్పుడూ కోరుకున్నానని తెలిపారు. తన సినిమాల్లో తెలంగాణ స్ఫూర్తి కనిపిస్తుందని చెప్పారు. ఆదిలాబాద్ తాండాల్లో గడిపిన వాడిని.. ఆ తాండాల్లో దాహార్తి తీర్చిన వాడినని ఏపీ డిప్యూటీ సీఎం వివరించారు. తెలంగాణ విభజన తీరుకు తాము వ్యతిరేకమన్నారు. పార్లమెంట్ తలుపులు మూసి రాష్ట్ర విభజించిన తీరును ప్రశ్నించామని చెప్పారు. తనకు వారాహి యాత్రకు అనుమతి ఇచ్చింది తెలంగాణ అని వ్యాఖ్యానించారు. వైసీపీ తనను ఆంధ్రప్రదేశ్‌లో అడుగుపెట్టనివ్వనంటే ఈ ప్రాంతం ఆదరించిందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లోనే తాను అధికారం కోరుకోలే దన్నారు. అలాంటిది తెలంగాణలో ఎందుకు కోరుకుంటానని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు, నాయకులకు ఆంధ్రప్రదేశ్‌పై విద్వేషం లేదన్నారు. విద్వేషం చూపించి ఉంటే ఆ రాష్ట్ర ప్రజలు ఇక్కడ తిరిగేవారు కాదని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో తనకేం పని కొందరు ప్రశ్నిస్తున్నారన్నారు. మీరు ఎవరు తనను బెదిరించడానికి అని ప్రశ్నించారు. తెలంగాణ మీ అయ్య జాగీరా అని వారిని ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ నిలదీశారు. తనపై దాడులు చేస్తామంటున్నారన్నారు. తనకు తెలంగాణలో కంటే ఏపీలోనే బెదిరింపులు అధికంగా ఉన్నాయని చెప్పారు. 2019 తాను ఓడిపోయినప్పుడు.. తెలంగాణ వాసులే.. ఇక్కడ ఆ పరిస్థితి రాదన్నారని ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ గుర్తు చేసుకున్నారు. తెలంగాణలో జనసేన ఎదగాలని ఎంతగానో ఎదురుచూస్తున్నారని తెలిపారు. మీరు ఎన్ని తిట్లు తిట్టినా.. తన గుండెలో తెలంగాణ ఉంటుందని స్పష్టం చేశారు. వైసీపీ గూండాల బెదిరింపుల ముందు ఈ బెదిరింపులు ఓ లెక్కా? అని అన్నారు. ఓ విశ్లేషకుడు ఇక్కడ తన గురించి తప్పుగా మాట్లాడారని తెలిపారు. ఆ విశ్లేషకుడి వల్లే ఈ గొడవ మొదలైందన్నారు. ఆ వ్యాఖ్యలపైనే జనసేన సైనికులు స్పందించారని వివరించారు. కొన్ని చోట్ల కేసులు పెట్టారు.. అందులో తన ప్రమేయం లేదని స్పష్టం చేశారు. పార్టీ స్థాపించి 13 ఏళ్లు గడుస్తున్నా ఇంకా మేం నోరు మూసుకుని కూర్చోవాలా? అంటూ అసహనం వ్యక్తం చేశారు. తెలంగాణలో మార్పు తప్ప మేం అధికారం కోరుకోవడం లేదని పేర్కొన్నారు. దేశంలో చాలా చోట్ల తెలుగువారు ఉన్నారని గుర్తు చేశారు. వాళ్లను అక్కడి నుంచి వెళ్లిపోమనడం కరెక్టేనా? అని ప్రశ్నించారు. ఇదిలావుంటే జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జూబ్లీహిల్స్ నివాసం వద్ద ఉద్రిక్తత నెలకొంది. ఆయన నివాసం వద్దకు భారీగా అభిమానులు, జనసేన కార్యకర్తలు చేరుకున్నారు. పవన్ ఇంటి వరకు వారిని పోలీసులు అనుమతించకపోవడం, అలాగే, జనసేన తలపెట్టిన జన సంకల్ప సభకు అనుమతి నిరాకరించడంపై కార్యకర్తలు ఆందోళనకు దిగారు. పవన్ ఇంటివైపు వెళ్తున్న జనసేన శ్రేణులు, అభిమానులను పోలీసులు అడ్డుకుంటున్నారు. ప్రభుత్వం, పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో పవన్ నివాసం సమీపంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తెలంగాణ ప్రజలకు ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జనసేన ఊపిరిలూదుకొన్నది తెలంగాణ గడ్డపైనేనని పేర్కొన్నారు. ఈ నేల నుంచే వారసత్వంగా పోరాట పటిమను పుణికి పుచ్చుకున్నదని చెప్పారు. తెలంగాణ సమున్నతంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. అణగారిన వర్గాల సంక్షేమం, యువత ఆకాంక్షలు, వ్యక్తి స్వేచ్ఛకు విఘాతం కలిగితే గళం వినిపించే తెగువ తెలంగాణలో ఉంది. ఆ లక్షణం జనసేన శ్రేణుల్లోనూ నిండుగా ఉంది. ఘనమైన చారిత్రక, సాంస్కృతిక వారసత్వ సంపద విలసిల్లే తెలంగాణ రాష్ట్రం సమున్నతంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నాను. తెలంగాణ కోసం బలిదానం చేసిన ప్రతి ఒక్కరికీ అంజలి ఘటిస్తున్నానని అన్నారు.


# రాష్ట్రంలో కాంగ్రెస్‌కు తిరుగులేదు

మొదటి తరువాయి

మున్సిపల్ ఎన్నికల్లో మా సత్తా చూపించాం. జిల్లా పరిషత్ ఎన్నికలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని భట్టి విక్రమార్క తెలిపారు. ఇకపోతే తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారికి ఇళ్ల స్థలాలు, ఇళ్లు కేటాయించే అంశంపై ప్రభుత్వం చాలా బలంగా ఉందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ప్రస్తుత తెలంగాణ మంత్రివర్గం రాష్ట్ర ప్రయోజనాల కోసం ఒక టీమ్‌లా అద్భుతంగా పనిచేస్తోందని డిప్యూటీ సీఎం కొనియాడారు. అందరి లక్ష్యం తెలంగాణ అభివృద్ధి మాత్రమేనని, క్షేత్రస్థాయిలో పనిచేసే పార్టీలకు ఎలాంటి ఆర్భాటపు ప్రచారాలు అవసరం లేదని, ప్రజలకు సేవ చేయడమే తమ మొదటి ప్రాధాన్యతని స్పష్టం చేశారు. అసెంబ్లీ, లోక్‌సభ , మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తన సత్తా చాటుకుందని గుర్తు చేస్తూ.. ప్రస్తుత ప్రభుత్వ పాలనకు తాను వంద శాతం మార్కులు వేస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఇదే ఊపుతో రాబోయే జిల్లా పరిషత్ ఎన్నికలపై కూడా ప్రభుత్వం త్వరలోనే సరైన నిర్ణయం తీసుకుంటుందని, 2028 లో జరిగే తదుపరి అసెంబ్లీ ఎన్నికల్లో తమకు ప్రత్యర్థులే ఎవరూ లేరని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలు, రాజకీయ పరిణామాలు , ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. జర్నలిస్టుల ఇళ్ల సమస్య పరిష్కారం కోసం ప్రత్యేకంగా అధికారులు పనిచేస్తున్నారని, దీనిపై ప్రభుత్వం సీరియస్‌గా పరిశీలిస్తోందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో 'రాజీవ్ ఆరోగ్యశ్రీ' పథకం అత్యంత అద్భుతంగా నడుస్తోందని, ప్రజలందరూ ఈ ఉచిత వైద్య సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ఈ పథకం సజావుగా సాగడం కోసం ప్రభుత్వం ప్రతి నెలా 150 కోట్ల నిధులను కేటాయిస్తోందని వెల్లడించారు. ఈ పథకం ద్వారా పేదలకు 10 లక్షల వరకు వైద్య బీమా కవరేజ్ లభిస్తుందని, ప్రభుత్వంలో పూర్తి బాధ్యతాయుతమైన విధివిధానాలు ఉన్నాయని చెప్పారు. వైద్య సేవలను మరింత బలోపేతం చేయడానికి వీలుగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులలో కొత్తగా 10 వేల బెడ్‌లను పెంచుతున్నట్లు ఆయన ప్రకటించారు. రాష్ట్రంలో రైతులకు ఎట్టి పరిస్థితుల్లోనూ కరెంట్ మీటర్లు పెట్టబోమని, ఉచిత కరెంట్ అందించి తీరుతామని ముఖ్యమంత్రి చేసిన ప్రకటనపై ప్రతిపక్షాలు నోరు మెదపకపోవడమే భవిష్యత్తులో తమ విజయానికి నిదర్శనమని భట్టి విక్రమార్క అన్నారు. అలాగే, సమాజంలో ఓట్ల గల్లంతు వ్యవహారంపై మీడియా ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఓటర్ల మ్యాపింగ్ , అన్–మ్యాపింగ్ ప్రక్రియలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువస్తున్న 'ఇందిరమ్మ జీవిత బీమా పథకం' రాష్ట్రంలోని లబ్దిదారులందరికీ ఎంతో ప్రయోజనకరంగా మారుతుందని భరోసా ఇచ్చారు. ధాన్యం కొనుగోళ్లపై బీజేపీ నాయకులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లపై భట్టి విక్రమార్క తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పూర్తిగా రైతు వ్యతిరేక ప్రభుత్వమని ధ్వజమెత్తారు. దేశంలో మొదటి నుండి గోదాములలో స్టాక్ ఉంచడం నేరమైనప్పటికీ, బీజేపీ ప్రభుత్వం మాత్రం అదానీ, అంబానీ లాంటి పెద్ద కార్పొరేట్ సంస్థలకు గోదాములు పెట్టుకునేలా లబ్ది చేకూర్చిందని ఆరోపించారు. తెలంగాణ బీజేపీ నేతలు ఇక్కడ రాజకీయాలు మాట్లాడటం మానేసి.. కేంద్రం ద్వారా ముందుగా ధాన్యం కొనుగోళ్లు జరిగేలా చూడాలని, ఆ తర్వాతే ఇతర విషయాల గురించి మాట్లాడాలని డిప్యూటీ సీఎం గట్టిగా హితవు పలికారు.

RNI NO: TGTEL/25/A0471 తెలుగు దిన పత్రిక

# మిడ్జిల్ మండలంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు


మిడ్జిల్ పోలీస్ స్టేషన్


మిడ్జిల్ తాసిల్దార్ కార్యాలయం


మిడ్జిల్ గ్రామపంచాయతీ దగ్గర జెండా ఆవిష్కరణ


మిడ్జిల్ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం


మిడ్జిల్ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

**మిడ్జిల్, జూన్ 02, (నేటి దర్శిని ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మిడ్జిల్ మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయంలో, ఎమ్మార్వో కార్యాలయం, పోలీస్ స్టేషన్, వివిధ ప్రభుత్వ కార్యాలయంలో, మండలంలోని వివిధ గ్రామపంచాయతీలో మంగళవారం రోజు ఘనంగా వేడుకలు నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద జాతీయ పతాకాలను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర సాధనకు కృషి చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. కార్యక్రమాల్లో ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామస్థులు పాల్గొని తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు పరస్పరం తెలియజేసుకున్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని చాటేలా గ్రామాల్లో వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి.


## పచ్చిరొట్ట విత్తనాలు జనుము జిలుగు సబ్సిడీపై పంపిణీకి సిద్ధం...

● మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్...



**ఆమనగల్లు, జూన్02(నేటి దర్శిని):** బుధవారం నుంచి సబ్సిడీపై జనుము, జిలుగు విత్తనాలు రైతులు ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం..1 ఆమనగల్లు షాపు నుంచి పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. విత్తనాలు కావలసినవారు ప్రతి రైతు పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు తో ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం షాప్ 1 నందు నిల్వ ఉన్నాయని, జనుము విత్తనాల ధర క్వింటాలుకు రూ: 15.550 సబ్సిడీ: 50 శాతం సబ్సిడీతో రూ: 7.775 రైతు చెల్లించవలసిన మొత్తం 7775 రూపాయలు 40 కిలోల బస్తా ధర రూ: 3110 జిలుగు విత్తనాల క్వింటాల్ పూర్తి ధర రూ: 16350 సబ్సిడీ 50% రూ; 8175 రైతు చెల్లించవలసిన మొత్తం రూ 8175 జిలుగు 30 కిలోల బస్తాకు రైతు చెల్లించాల్సిన ధర రూ:2452 రైతు చెల్లించాల్సి ఉంటుంది. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యునిగా ఆసిఫ్ అలీ



**కడ్తాల్,జూన్02(నేటి దర్శిని);** తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యునిగా కడ్తాల్ మండలానికి చెందిన ఆసిఫ్ అలీ నియమితులయ్యారు. మంగళవారం ఆయనకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నియామకపు ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా ఆసిఫ్ అలీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలు, జిల్లా, మండల పరిషత్ లకు వనరులను పెంపొందించడం, వాటిని పటిష్టం చేయడం, ఆదాయం నిధుల కేటాయింపు, ఆర్థిక బలోపేతం, స్థానిక సంస్థల ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచడానికి కొత్త ఆదాయం అన్వేషించడం అని అన్నారు. ఆయన రెండేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి సీఎం రేవంత్ రెడ్డి ఈ పదవిని కట్టబెట్టారు. ఈ నియామకానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు.

## మున్ననూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

● జాతీయ జెండా ఎగరవేసిన గ్రామ సర్పంచ్ చిట్టంపల్లి సుజాత మల్లికార్జున్ రెడ్డి



**మిడ్జిల్, జూన్ 02, (నేటి దర్శిని ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మిడ్జిల్ మండలంలోని మున్ననూర్ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిట్టంపల్లి సుజాత మల్లికార్జున్ రెడ్డి జాతీయ జెండాను ఎగరవేసి తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారుల సేవలను గుర్తుచేస్తూ, రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం గ్రామ ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, వివిధ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొని జాతీయ జెండాకు వందనం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి.

## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మంత్రి, ఎంపి, ఎమ్మెల్యేలు



**ఉమ్మడి వరంగల్, జూన్ 2(నేటి దర్శిని బ్యూరో):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్నిపురస్కరించుకుని హనుమకొండలో నిర్వహించిన అధికారిక కార్యక్రమాల్లో రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ కడియం కావ్య తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద పుష్పాంజలి ఘటించి అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం పరేడ్ గ్రౌండ్స్‌లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్వాతంత్ర్యసమరయోధులను ఘనంగా సత్కరించి వారి సేవలను కొనియాడారు. అలాగే వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాల్స్ ను సందర్శించి వాటిలో ప్రదర్శించిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల వివరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కె.ఆర్. నాగరాజు, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్, వివిధ శాఖల అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల తల్లిదండ్రులకు నమస్కారములు...




**మిడ్జిల్ , జూన్ 02, (నేటి దర్శిని ప్రతినిధి):** మీ పిల్లల భవిష్యత్తు కొరకు ఏ పాఠశాలలో చేర్పించాలనే ఆలోచనలో పడ్డారా. అయితే మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు మీ పిల్లల విజ్ఞాన బాటలు వేయుట కొరకు అహర్నిశలు శ్రమించే అధ్యాపక బృందంచే మంచి బోధన మంచి హాస్టల్ వసతి ఉంటుందని నమ్మి... ఒక్కసారి మన పరిసర ప్రాంతమైన, మిడ్జిల్ మండల కేంద్రంలో శ్రీ చైతన్య భారతి హై స్కూల్ , హైదరాబాదులోని చంపాపేట్ పరిధిలో శ్రీ ఆకాష్ జూనియర్ కాలేజ్ పాఠశాలను, కాలేజీని సందర్శించి మీ పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దాలని కోరడమైనది. మీ పిల్లలకు ఆస్తులు అంతస్తులు ఇవ్వాలని కోరిక తపన మంచిదే కానీ వాటిని నిలుపుకోవాలంటే జ్ఞానమే మొదటి ఆయుధమని భావిస్తారని ఆశిస్తూ... మీ శ్రీ ఆకాష్ జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్ వై. రాజేందర్ రెడ్డి. ఫోన్ 7995551213

## చిల్వేర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

● జాతీయ జెండా ఎగరవేసిన గ్రామ సర్పంచ్ బోల్గం నాగరాజుగౌడ్





**మిడ్జిల్, జూన్ 02, (నేటి దర్శిని ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మిడ్జిల్ మండలంలోని చిల్వేర్ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బోల్గం నాగరాజ్ గౌడ్ జాతీయ జెండాను ఎగరవేసి తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారుల సేవలను గుర్తుచేస్తూ, రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం గ్రామ ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, వివిధ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొని జాతీయ జెండాకు వందనం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి.

## రాష్ట్రస్థాయి హస్తకళల పోటీలో గుర్రంపోడు విద్యార్థిని పవన్ తేజశ్రీకి ద్వితీయ బహుమతి



**గుర్రంపోడు జూన్ 2 (నేటి దర్శిని):** విద్యా వారోత్సవాల సందర్భంగా ఈ ఏడాది మే 16న హైదరాబాద్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ, జూబ్లీహిల్స్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి హస్తకళ మరియు సాంస్కృతిక పోటీలలో పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్, గుర్రంపోడుకు చెందిన విద్యార్థిని పవన్ తేజశ్రీ విశిష్ట ప్రతిభ కనబరిచి ద్వితీయ బహుమతిని కైవసం చేసుకుంది. పేపర్ క్రాఫ్ట్ మరియు బీడ్ క్రాఫ్ట్ విభాగాల్లో తన సృజనాత్మకతను ప్రదర్శించిన పవన్ తేజశ్రీ రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం సాధించి పాఠశాలకు, మండలానికి, జిల్లాకు గౌరవం తీసుకువచ్చిందని పాఠశాల ప్రిన్సిపాల్ రాగిణి తెలిపారు. ఈ విజయానికి మార్గదర్శక ఉపాధ్యాయురాలు శ్రీమతి శీతల్ అందించిన నిరంతర శిక్షణ, ప్రోత్సాహం, సహకారం కీలక పాత్ర పోషించాయని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థిని పవన్ తేజశ్రీతో పాటు ఉపాధ్యాయురాలు శీతల్‌ను ప్రిన్సిపాల్ రాగిణి అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు విజేతలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. పవన్ తేజశ్రీ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించి పాఠశాలకు మరింత కీర్తి తీసుకురావాలని గుర్రంపోడు మోడల్ స్కూల్ కుటుంబం ఆకాంక్షించింది.

## బిజెపి ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ శిక్షణ...



**ఆమనగల్లు జూన్02(నేటి దర్శిని);** నాగర్ కర్నూల్ జిల్లాలో మంగళవారం భారతీయ జనతా పార్టీ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ శిక్షణ మహాభియాన్..2026 జిల్లా శిక్షణ శిబిరా న్ని రాజ్యసభ హౌస్ కమిటీ సభ్యుడు, బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కే.లక్ష్మణ్, జాతీయ ఓబిసి మాజీ మెంబర్ తల్లోజు ఆచారి తో కలిసి పాల్గొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగాపార్టీ ముఖ్య నాయకులు మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలు, అంత్యోదయ భావన, సేవా దృక్పథం,సంస్థాగత బలోపేతం, మరియు ప్రజాసేవ పట్ల కార్యకర్తల్లో మరింత అవగాహన పెంపొందించే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమం పార్టీని మరింత బలోపేతం చేస్తుందని నమ్మకం ఉందని, సుశిక్షిత కార్యకర్త.. శక్తివంతమైన సంస్థ వికసితభారత్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మున్సిపల్ కౌన్సిలర్లు నిరంజన్ నాయక్,కో ఆప్షన్ మెంబర్ చుక్క అల్లాజిగౌడ్, మాజీ కౌన్సిలర్లు గోరటి నరసింహ,చెక్కల లక్ష్మణ్, పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# నిరుద్యోగులకు ఉచిత పోటీ పరీక్షల శిక్షణ..

● 'ఇ క్లాసెస్' యాప్‌ను ప్రారంభించిన జగదీశ్వర్ రెడ్డి



**నల్లగొండ, జూన్ 2(నేటి దర్శిని):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకులు, విద్యార్థుల కోసం రూపొందించిన "రాకేష్ రెడ్డి ఇ క్లాసెస్" మొబైల్ యాప్‌ను మాజీ మంత్రి, నల్లగొండ ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కోచింగ్ సెంటర్లకు వెళ్లి వేలాది రూపాయలు ఖర్చు చేయలేని పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఈ డిజిటల్ విద్యా వేదిక ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా నాణ్యమైన విద్యాబోధనను నిరుద్యోగుల చెంతకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలైన ఆర్ఆర్‌బీ, ఎస్ఎస్‌సీ, బ్యాంకింగ్ పరీక్షలతో పాటు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలైన గ్రూప్స్, పోలీస్ నియామకాలు మరియు ఇతర పోటీ పరీక్షలకు సంబంధించిన అంశాలపై అనుభవజ్ఞులైన అధ్యాపకులతో శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉద్యోగ సాధనలో విజయం సాధించాలని ఆకాంక్షించిన జగదీశ్వర్ రెడ్డి, త్వరలోనే యాప్‌కు సంబంధించిన పూర్తి వివరాలను అధికారికంగా ప్రకటిస్తామని తెలిపారు. విద్యార్థులు తమ మొబైల్ ఫోన్లలో యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఉచితంగా క్లాసులు వినడంతో పాటు అధ్యయన సామగ్రిని కూడా పొందవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాకేష్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి, లక్ష్మి నరసింహ రెడ్డి, రాజేష్ రెడ్డి, వేముల యాదయ్య, రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మలిదశ తెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ రక్షణ సేన ఘన సన్మానం





● ఉద్యమకారులకు పింఛన్, హెల్త్ కార్డు, ప్లాట్లు ఇవ్వాలి: ఆలేరు ఇంచార్జ్ మణిపాల్ రెడ్డి



**ఆలేరు, జూన్ 2(నేటి దర్శిని):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో మలిదశ తెలంగాణ ఉద్యమకారులకు ఘన సన్మానం నిర్వహించారు. తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపు మేరకు ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందడి మణిపాల్ రెడ్డి పూలమాలలు, శాలువాలతో ఉద్యమకారులను సత్కరించారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఫ్రెండ్స్ క్లబ్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారులు ఎర్ర జాన్సన్, పూల నాగయ్య, తమ్మిడి పద్మారావు, మొగుళ్ల దేశాయిరెడ్డి, ఆడెపు బాలస్వామి, మందుల విజయలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల స్థూపంతో పాటు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కందడి మణిపాల్ రెడ్డి మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 1997 నుంచి అనేక కష్టనష్టాలను భరించి ఉద్యమించిన నాయకులను గుర్తించి గౌరవించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నిజాయితీ గల ఉద్యమకారులను గుర్తించడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నిజమైన ఉద్యమకారులను స్వాతంత్ర్య సమరయోధుల మాదిరిగా గుర్తించి వారికి పింఛన్, హెల్త్ కార్డు, 250 గజాల స్థలం వంటి సౌకర్యాలు కల్పించి గౌరవించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన నాయకులు, ఉద్యమకారులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పేదలకు అల్పాహార సేవ

● కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం








**ఎల్.బి.నగర్, జూన్ 2(నేటి దర్శిని):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో పేదల బస్తీలో అల్పాహార సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలకు ఉదయపు అల్పాహారం పంపిణీ చేసి, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను సేవా కార్యక్రమాలతో ఘనంగా జరుపుకున్నారు."జై తెలంగాణ" నినాదాల మధ్య నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొని అల్పాహారం స్వీకరించారు. సమితి ప్రతినిధులు, కార్యకర్తలు సేవా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షులు కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ, తెలంగాణ దేశంలోనే అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఒకటిగా నిలిచిందన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, కుటుంబాలను గౌరవప్రదంగా పోషించుకునే అవకాశాలను తెలంగాణ అందిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని, సమష్టి కృషితో తెలంగాణను మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పిస్తూ, వారి ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమం, సామాజిక ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. 2014 జూన్ 2న ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో విశేష పురోగతి సాధిస్తూ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణ గోపాల్ సేవా సమితి సభ్యులు, స్థానిక ప్రముఖులు, సేవాభావంతో ముందుకొచ్చిన స్వచ్ఛంద కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**నల్గొండ, జూన్ 2 (నేటి దర్శిని):** బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం 12వ వార్షికోత్సవ వేడుకలను నల్గొండ జిల్లా బీఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పార్లమెంట్‌లో 39 మంది ఎంపీల మద్దతును సమీకరించి తెలంగాణ ఆకాంక్షకు బలమైన మద్దతు తెలిపిన బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు కుమారి మాయావతి సేవలను నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమానికి నల్గొండ జిల్లా అధ్యక్షులు రావులపాటి రవిశంకర్ అధ్యక్షత వహించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో బహుజన సమాజ్ పార్టీ పోషించిన పాత్రను ఆయన వివరించారు. ముఖ్య అతిథులుగా నల్గొండ పార్లమెంట్ ఇన్‌చార్జి వంటెపాక యాదగిరి, భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జిలు కత్తుల కాన్షీరామ్, కిరణ్ పాల్గొన్నారు. విశిష్ట అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు బాష్పాక శివ హాజరయ్యారు. అలాగే నల్గొండ నియోజకవర్గ ఇన్‌చార్జిలు ఓంటెపాక కిరణ్ కుమార్, ఇటుకల నవీన్, నియోజకవర్గ అధ్యక్షులు కంబాలపల్లి మధు, మునుగోడు ఇన్‌చార్జి బొట్ట శివ, నాగార్జునసాగర్ ఇన్‌చార్జి షేక్ సోహెల్, నకిరేకల్ నియోజకవర్గ జనరల్ సెక్రటరీ తాటిపాముల వెంకన్న, చింతా సైదులు తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి బహుజనుల ఆకాంక్షల సాధన కోసం బీఎస్పీ నిరంతరం కృషి చేస్తుందని నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# ముప్పారం గ్రామంలో ఘనంగా బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ



**నిడమనూరు, జూన్ 2 (నేటి దర్శిని):** తెలంగాణ రాష్ట్రం సాధించి 12 సంవత్సరాలు పూర్తిచేసుకుని 13వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ముప్పారం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ జాతిపిత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) ఆశయాలకు అనుగుణంగా, మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ ఆదేశాల మేరకు గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాధనలో బీఆర్ఎస్ పార్టీ పాత్రను నాయకులు గుర్తు చేసుకుంటూ, రాష్ట్ర అభివృద్ధికి పార్టీ చేసిన కృషిని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు అన్నెబోయిన కొండల్, శివాలయం మాజీ చైర్మన్ దరిబ్ లింగప్ప, మండల నాయకులు పాలువాయి వెంకటేశం, మేకల హనుమయ్య, మర్రి చిన్న దుర్గయ్య, క్రాంతికుమార్, మేరెడ్డి శ్రీనివాస్, అలంపెల్లి పెద్ద వెంకన్న, గోవర్ధన్, పుట్ట శ్రీను, మేకల వెంకటేశం, మునగ సైదయ్య, భాగం జగతి, తాడూరి యాదయ్య, సల్ల రామయ్య, కంచి సాయి, పగిళ్ల శివ, తరి సైదయ్య, మేకల అనిల్, శ్రీను, మర్రి కోటేష్, మహేష్, కాశీమల్ల సైదయ్య, గణపురం నరసింహ, సాయి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చండూరులో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**చండూరు, జూన్ 2 (నేటి దర్శిని):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని చండూరు మున్సిపాలిటీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి రాష్ట్ర ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రస్తావిస్తూ రాష్ట్ర పురోగతిలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా పట్టణంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఆర్డీవో శ్రీదేవి, ఎమ్మార్వో రమాకాంత్ శర్మ జాతీయ పతాకాలను ఆవిష్కరించి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం, మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ్, కౌన్సిలర్లు ఋషిపాక వాసు, సామ సుజాత యాదవ్ రెడ్డి, జెల్ల ధనమ్మ శ్రీనివాస్, కోడి సుష్మ వెంకన్న, కటకం రమేష్, కో-ఆప్షన్ సభ్యులు కల్లెట్ల చంద్రకళ మారయ్య, మొగుదాల సత్తమ్మ వెంకన్న, షేక్ ఖలీల్, షేక్ సలీమా షరీఫ్, వార్డ్ అధికారులు, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ ఎం. అరవింద్ రెడ్డి, బిల్ కలెక్టర్లు, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్న బిఆర్ఎస్ నాయకులు.....



**ఆమనగల్లు,జూన్02(నేటి దర్శిని);**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షుడు పోనుగోటి అర్జున్ రావు ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. హైదరాబాద్.. శ్రీశైలం జాతీయ రహదారిపై పార్టీ కార్యకర్తలతో,ముఖ్య నాయకులతో కలిసి మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు, కౌన్సిలర్ పాపిశెట్టి రాము, నాగిళ్ల జగన్,ఎంగలి భాగ్యలక్ష్మి రఘు, పుల్లారెడ్డి అనుష శ్రీశైలం, దుడ్డు ఆంజనేయులు, యనమల్ల రమేష్,రామ్ నుంతల మాజీ ఎంపీటీసీ సరిత పంతు నాయక్, పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ ఖలీల్,ఎంగలి శ్రీధర్, గుత్తి బాలస్వామి, గుద్దేటి మహేష్ నేత, శ్రీను నాయక్,గుజ్జరి గోపి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్న కాంగ్రెస్ శ్రేణులు...

- ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి....



**ఆమనగల్లు,జూన్02(నేటి దర్శిని);**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆమనగల్లు లోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తెల్గమల్ల జగన్, మున్సిపాలిటీ అధ్యక్షుడు మానయ్య, ఆమనగల్లు మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు,10 వ వార్డు కౌన్సిలర్ కోగూరి అనిత శ్రీనివాస్ రెడ్డి, అవ్వారి శివలింగం, కృష్ణ నాయక్, మార్కెట్ చైర్ పర్సన్ యాట గీత నరసింహ, కేఎన్ఆర్ వ్యవస్థాపక అధ్యక్షుడు మెకానిక్ బాబా,మంగళపల్లి గ్రామ వార్డు సభ్యుడు జగన్, ఎండి అబ్దుల్ రహీం, మహేష్,ఐఎన్ టియుసి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎంగలి ప్రసాద్,ఫరీద్,భూపాల్, గాజుల సురేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తాళ్ల రవీందర్, శ్రీశైలం,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,ముఖ్య నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్లు నూతన ఎంపీడీవో జై రామ్ విజయ్ కు సన్మానం

- సన్మానించిన మేడిగడ్డ తండా ఉప సర్పంచ్ విజయ్ రాథోడ్....



**ఆమనగల్లు,జూన్02(నేటి దర్శిని);**
ఆమనగల్లు మండలానికి నూతన ఎంపీడీవో గా బాధ్యతలను చేపట్టిన జై రామ్ విజయ్ ని మంగళవారం మేడిగడ్డ తాండ గ్రామ పంచాయితీ ఉపసర్పంచ్ విజయ్ రాథోడ్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జై రామ్ విజయ్ ని మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సన్మానంచేసి అభినందించారు.వారితో తండా అభివృద్ధి గురించి విజయ్ రాథోడ్ చర్చించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంబర్ సింగ్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు హరిలాల్, తండా ముఖ్య నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆటో-కారు ఢీకొని యువ డ్రైవర్ మృతి



**అనుముల, జూన్ 2 (నేటి దర్శిని):**
అనుముల మండలం శ్రీనాధపురం స్టేజి సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ ఆటో డ్రైవర్ మృతి చెందాడు. ఆటో, కారు ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదంలో ఆటో డ్రైవర్ రుద్రాక్ష కుమార్ (30) తీవ్రంగా గాయపడి ఘటన స్థలంలోనే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న అనుముల మండల పోలీస్ స్టేషన్ సిబ్బంది వెంటనే ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మృతుడు నల్గొండ మండలం ఖాజీరామారం గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.ప్రమాదానికి గల పూర్తి కారణాలు తెలియాల్సి ఉందని, తదుపరి వివరాలు దర్యాప్తులో వెల్లడవుతాయని పోలీసులు పేర్కొన్నారు.

# వైద్యం, గృహం, ఉపాధి అంశాల్లో అవసరమైన వారికి అండగా నిలుస్తున్న డాక్టర్ కడియం కావ్య


- కష్టాల్లో ఉన్న కుటుంబాల కన్నీరు తుడుస్తూ మనసున్న ప్రజాప్రతినిధిగా గుర్తింపు పొందుతున్న డా. కడియం కావ్య
- అభివృద్ధితో పాటు మానవత్వాన్ని చాటుతున్న ఎంపీ
- ప్రజలకు మరింత చేరువవుతున్న ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**ఉమ్మడి వరంగల్ జూన్ 2 (నేటి దర్శిని బ్యూరో):**
ప్రజల సమస్యలను కేవలం వినడమే కాకుండా వాటి పరిష్కారానికి వ్యక్తిగతంగా చొరవ తీసుకుంటూ మానవత్వంతో ముందుకు సాగుతున్న నాయకురాలిగా ఎంపీ డా.కడియం నిలుస్తున్నారు.కాళోజి కళాక్షేత్రం ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హనుమకొండకు వచ్చిన సందర్భంలో, తన తండ్రి భుజాలపై కూర్చొని "నేను క్యాన్సర్ పేషెంట్ని... నన్ను కాపాడండి" అంటూ ప్లకార్డు పట్టుకున్న ఆరేళ్ల బాబు ఎంపీ కడియం కావ్య దృష్టిని ఆకర్షించాడు. వెంటనే ఆకుటుంబాన్నిపిలిపించుకుని వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు.రోజు వారి కూలీగా ఉల్లిగడ్డల వ్యాపారి వద్ద పని చేస్తూ జీవనం సాగిస్తున్న ఆ చిన్నారి తండ్రి, కుమారుడి వైద్య ఖర్చులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకుని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియంకావ్యచలించిపోయారు. వెంటనే స్పందించి స్వయంగా వైద్యులతో మాట్లాడి ఎల్ఓసీ ద్వారా ఆ చిన్నారికి చికిత్స అందేలా చర్యలు తీసుకున్నారు. గత రెండు సంవత్సరాలుగా ప్రతి ఆరు నెలలకు ఒక్కసారి రూ.5 లక్షల చొప్పున 2 ఏళ్లుగా వైద్య సహాయం అందిస్తూ ఆ కుటుంబానికి అండగానిలిచారు. అంతేకాకుండా, సొంత ఇల్లు లేక అద్దె ఇంట్లో కష్టాలు పడుతున్న ఆ కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న ఎంపీ డాక్టర్ కడియం కావ్య, స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో స్వయంగా మాట్లాడి ఇందిరమ్మ డబుల్ బెడ్రూమ్ ఇంటి మంజూరుకు కృషి చేశారు. ఎంపీ చొరవతో ఆ కుటుంబం నేడు సొంత ఇంటి కలను సాకారం చేసుకుంది.ఇదే కార్యక్రమంలో మరో నిరుపేద కుటుంబానికి కూడా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఆశాకిరణంగా నిలిచారు. వృద్ధురాలైన తల్లికి వికలాంగుడైన కుమారుడు ఉండటంతో జీవనం దుర్భరంగా మారింది. అద్దె చెల్లించే పరిస్థితి కూడా లేక, ఎలాంటి ఆధారం లేక ఇబ్బందులు పడుతున్న ఆ కుటుంబం గురించి తెలుసుకున్న ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వారి సమస్యను తన సమస్యగా భావించి ముందుకు వచ్చారు. స్థానిక ఎమ్మెల్యే తో మాట్లాడి ఇందిరమ్మ డబుల్ బెడ్రూమ్ ఇంటి మంజూరుకు కృషి చేసి ఈరోజు వారికి ఇంటి పట్టా అందేలా చేశారు. నేడు హనుమకొండలోని కాళోజి కళాక్షేత్రంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్లు, 2 టు బిహెచ్కె ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య లబ్ధిదారులకు ఇల్లు మంజూరు పట్టాలను అందజేశారు. ప్రజల బాధలను కేవలం ఫిర్యాదులుగా కాకుండా కుటుంబ సభ్యుల సమస్యలుగా భావిస్తూ స్పందించడం వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రత్యేకతగా నిలుస్తున్నారు. వైద్యం, విద్య, గృహం, ఉపాధి వంటి అంశాల్లో అవసరమైన వారికి అండగా నిలుస్తూ, ప్రజా సేవకు కొత్త అర్థం చెబుతున్నారు.నాయకత్వం అంటే కేవలం అభివృద్ధి పనులు ప్రారంభించడం మాత్రమే కాదు, కష్టాల్లో ఉన్న ఒక కుటుంబం కన్నీరు తుడవడం కూడా అని తన కార్యాచరణ ద్వారా నిరూపిస్తున్న ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పార్లమెంట్ ప్రజలకు మనసున్న ప్రజాప్రతినిధిగా మరింత చేరువవుతున్నారు.

# అక్రమ నిర్మాణాలలో ఏసీపీ వాటా ఎంత..?

- తార్నాక సర్కిల్లో జిహెచ్ఎంసి నిబంధనలు వర్తించవా.?
- అధికారులకు, సిబ్బందికి అక్రమ భవనాలే ఆదాయ వనరులా.?
- ఏసిపి పావనీ అక్రమాలపై ఏసీబీ, విజిలెన్స్ చర్యలు ఉండావా .?
- చైన్ మెన్ రాజు అక్రమ నిర్మాణాలకు అండగా ఉన్నాడా.?
- అక్రమ నిర్మాణాల పర్మిషన్ కాపీలు ఇవ్వని ఏసీపీ పావని, చైన్ మెన్ రాజు
- నిర్మాణాల వద్ద పరిమిషన్ ప్లాన్ కాపీల ప్లెక్సీలు ఏర్పాటు చేయాలన్న నిబంధన గాలికేనా.?



**సికింద్రాబాద్,జూన్02 ( నేటి దర్శిని):**
తార్నాక సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు రోజు రోజుకూ పెరుగుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం చూసీ చూడనట్టుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. జిహెచ్ఎంసి నిబంధనలను బహిరంగంగా ఉల్లంఘిస్తూ నిర్మాణాలు రెండంతస్తులకు నిర్మాణ అనుమతులు తీసుకొని ఏకంగా 5 అంతస్తులు అక్రమంగా అపార్ట్మెంట్లు నిర్మించి అమ్మకాలు చేస్తున్న వాటిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. బౌద్ధ నగర్ డివిజన్ పరిధిలో నాలా కబ్జా చేసి రెండు అంతస్తుల కు అనుమతులు తీసుకొని ఏకంగా 5 అంతస్తుల వరకు నిర్మాణం చేసినట్లు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సికింద్రాబాద్ జోన్ పరిధిలో ఉన్న సర్కిల్లో టౌన్ ప్లానింగ్ అధికారులు, జోనల్ సిపి, డిప్యూటీ కమిషనర్లు అక్రమ నిర్మాణాలకు అండగా నిలుస్తూ కోట్ల రూపాయల వ్యాపారం నడుపుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**నోటీసులు లేవు, కూల్చివేతలు లేవు..**
జిహెచ్ఎంసి చట్టాల ప్రకారం అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే ముందుగా నోటీసులు ఇవ్వాలి. వెంటనే నిర్మాణాలను నిలిపివేసి కూల్చివేతలు చేపట్టాలి. కానీ తార్నాక, మెట్టుగూడ సర్కిల్ పరిధిలో మాత్రం ఈ నిబంధనలు కేవలం పుస్తకాలకే పరిమితమయ్యాయని స్థానికులు మండిపడుతున్నారు. భారీ కమర్షియల్ భవనాలు, అక్రమ సెల్లార్లు, అదనపు అంతస్తులు, పార్కింగ్ లేకుండా నిర్మిస్తున్న కట్టడాలు అధికారుల కళ్లముందే కొనసాగుతున్నా చర్యలు తీసుకోవడానికి అధికారులకు ఎందుకు మనసు రావడంలేదని దీని వెనుక ఆర్థిక లావాదేవీల కారణామా అంటూ స్థానికులు మండిపడుతున్నారు.

**"బిల్డర్స్ అసోసియేషన్" పేరుతో అక్రమ నిర్మాణాల దందా.**
నిర్మాణాలు సామాన్యుని కళ అది పైన చెప్పడానికి కొటేషన్ కానీ ఇక్కడ జరుగుతుంది పూర్తిగా ఇల్లీగల్ రెండు అంతస్తులకు అనుమతులు తీసుకొని ఏకంగా ఐదు అంతస్తులు కట్టి అపార్ట్మెంట్లు చేసి అమ్మకాలు చేస్తూ తెల్ల చొక్కల చాటున నల్లటి దొంగలు అన్న చందసంగ పరిస్థితి మారుతుంది. దీనికి కారణం టౌన్ ప్లానింగ్ అధికారులు జిహెచ్ఎంసి ఆదాయానికి గండి కొట్టి, లంచాలు తీసుకొని బిల్డర్లకు పూర్తిగా సహకరిస్తున్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. కొంతమంది అక్రమార్కులు బిల్డర్ల సంఘం పేరును అడ్డుపెట్టుకుని అక్రమ నిర్మాణాలను నిర్భయంగా కొనసాగిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులతో అంతర్గత ఆర్థిక ఒప్పందాలు కుదుర్చుకుని ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రెసిడెన్షియల్ అనుమతులతో కమర్షియల్ భవనాలు నిర్మించడం, సెట్బ్యాక్లు లేకుండా కట్టడాలు, అక్రమ సెల్లార్లు నిర్మించడం, రోడ్లను ఆక్రమించడం వంటి అనేక అక్రమ చర్యలు బహిరంగంగానే జరుగుతున్నాయని ప్రజలు పేర్కొంటున్నారు.



**ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి..**
గ్రేటర్ హైదరాబాద్ నగరంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాల వల్ల ప్రభుత్వానికి కోట్ల రూపాయల ఆదాయం నష్టపోతున్నట్లు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. సరైన అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే అభివృద్ధి ఛార్జీలు, పన్నులు, ఇతర రుసుములు ప్రభుత్వ ఖజానాకు చేరవు. దీనివల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి పడుతున్నా జిహెచ్ఎంసి, సిఎంసి, ఎం ఎం సి కమిషనర్లు, జలమండలి, విద్యుత్ శాఖలు, విజిలెన్స్, ఏసీబీ ఎందుకు స్పందించడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**టౌన్ ప్లానింగ్ అధికారులపై ఆరోపణల వెల్లువ**
మెట్టుగూడ,తార్నాక సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారుల పాత్రపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అక్రమ నిర్మాణాలు అధికారుల పూర్తి సహకారం లేకుండా సాధ్యం కావని స్థానికులు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. సాక్షాత్ డిప్యూటీ కమిషనర్లకు ఫిర్యాదులు చేసినా అసలు స్పందన లేదని, ఫోన్లు చేసినా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డబ్బులు ఇస్తే నిర్మాణాలకు గ్రీన్ సిగ్నల్..లేదంటే నోటీసులు, లంచాలే ప్రధానంగా అన్న విధంగా మున్సిపల్ శాఖ నడుస్తోందని ప్రజల విమర్శలు వినిపిస్తున్నాయి.

**ఏసీబీ, విజిలెన్స్ దృష్టి సారిస్తాయా**
అక్రమ నిర్మాణాల వెనుక భారీ అవినీతి జరిగుతోందన్న ఆరోపణల నేపథ్యంతో పాటు ప్రభుత్వ ఆదాయానికి కోట్లలో గండిపడుతుందన్న వాస్తవాలపై ఏసీబీ, విజిలెన్స్ అధికారులు రంగంలోకి దిగాలనే డిమాండ్లు పెరుగుతున్నాయి. అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్న అధికారుల ఆస్తులపై విచారణ జరపాలని ప్రజా సంఘాలు కోరుతున్నాయి. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి ప్రభుత్వానిబంధనలు తుంగలో తొక్కుతున్న బిల్డర్లపై, అక్రమ నిర్మాణదారులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో నగర ప్రణాళిక పూర్తిగా దెబ్బతింటుందని పట్టణాభివృద్ధి నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**అక్రమ నిర్మాణాలపై అవినీతి అధికారుల సమాధానాలు ఎప్పుడో**
అనుమతులు లేకుండా నిర్మాణాలు ఎలా కొనసాగుతున్నాయి. అధికారులు ఎందుకు మౌనం పాటిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలు సామాన్యులకేనా.? అక్రమ నిర్మాణాల వెనుక ఉన్న అసలు మాఫియా ఎవరు.?
మున్సిపల్ అనుమతులు లేకుండా విద్యుత్ శాఖ అధికారులు మీటర్లు ఎలా ఇస్తున్నారు. మున్సిపల్ అనుమతులు లేని వాటికి జలమండలి అధికారులు తాగునీరు డ్రైనేజ్ కనెక్షన్ ఎలా ఇస్తున్నారు.? అక్రమ నిర్మాణాలలో చేస్తున్న వ్యాపారులకు ట్రేడ్ లైసెన్ ఎలా జారీ చేస్తున్నారు. అనే అనేక ప్రశ్నలకు సంబంధిత అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. లేకపోతే తార్నాక సర్కిల్ అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారిందనే విమర్శలు మరింత బలపడే అవకాశముంది. మరి దీనిపై జోనల్ కమిషనర్ మంగతాయారు డిప్యూటీ కమిషనర్ ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

# ఎగ్జిబిషన్‌లో అదృష్టవంతుడికి అయోధ్య దర్శనం

● లక్కీ డ్రాలో గెలిచి నలుగురు కుటుంబ సభ్యులతో ఉచిత విమాన ప్రయాణం

● కె.ఎస్.హ్యాండ్లూమ్ హ్యాండీక్రాఫ్ట్ ఫర్ ఎగ్జిబిషన్ నిర్వాహకుడు కార్తీక్ శ్రీనివాస్ వెల్లడి

● జూన్ ఒకటవ తారీకు బల్కంపేట వాస్తవ్యుడు నాగేందర్ లక్కీడ్రా లో గెలుపు



**హైదరాబాద్,జూన్02 ( నేటి దర్శిని):** ఎగ్జిబిషన్‌కు వచ్చిన సందర్శకులకు వినూత్నంగా ఆధ్యాత్మిక యాత్రను బహుమతిగా అందిస్తూ కేఎస్ హ్యాండ్లూమ్ హ్యాండీక్రాఫ్ట్ ఫన్ ఫెయిర్ నిర్వాహకులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. హైదరాబాద్‌లోని జేఎన్టీయూ నెక్సస్ మాల్ వెనుక నిర్వహిస్తున్న ఈ ఎగ్జిబిషన్‌లో ప్రతి సోమవారం నిర్వహించే లక్కీ డ్రా ద్వారా విజేతలకు అయోధ్య దర్శనం కల్పించే కార్యక్రమం సందర్శకుల ప్రశంసలు అందుకుంటోంది. ఎగ్జిబిషన్ నిర్వాహకుడు కార్తీక్ శ్రీనివాస్ మాట్లాడుతూ అయోధ్యలోని శ్రీరామ మందిరాన్ని తలపించేలా ప్రత్యేక సెట్‌ను ఏర్పాటు చేసి భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా ఎగ్జిబిషన్ టికెట్ కొనుగోలు చేసి సందర్శించిన వారిలో ప్రతి వారం ఒక అదృష్టవంతుడిని ఎంపిక చేసి, అతని కుటుంబంలోని నలుగురు సభ్యులకు అయోధ్య వెళ్లి రావడానికి ఉచిత విమాన టికెట్లను అందిస్తున్నట్లు వెల్లడించారు. జూన్ 1న నిర్వహించిన లక్కీ డ్రాలో బల్కంపేటకు చెందిన మెడికల్ షాప్ నిర్వాహకుడు నాగేందర్ విజేతగా నిలిచారు. లక్కీ డ్రా ఫలితాలు ప్రకటించగానే అక్కడి సందర్శకులు హర్షధ్వానాలు వ్యక్తం చేశారు. అయోధ్య యాత్రకు ఉచిత విమాన టికెట్లు లభించడం తనకు ఎంతో ఆనందంగా ఉందని నాగేందర్ తెలిపారు. సాధారణంగా ఎగ్జిబిషన్‌లలో వస్తువుల కొనుగోళ్లకు మాత్రమే పరిమితమయ్యే ఆఫర్లకు భిన్నంగా, భక్తి, కుటుంబ ఆనందాన్ని కలిపి అయోధ్య దర్శనం అవకాశం కల్పించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు సందర్శకులకు మరపురాని అనుభూతిని అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఎగ్జిబిషన్‌ను సందర్శిస్తున్న ప్రజలు కూడా ఈ వినూత్న ఆలోచనను స్వాగతిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు మరింత మందికి ఆధ్యాత్మిక యాత్ర అవకాశాలను అందిస్తాయని అభిప్రాయపడుతున్నారు. అయోధ్య దర్శనం కోసం లక్కీ డ్రా ద్వారా విజేతలను ఎంపిక చేయడం ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో చర్చనీయాంశంగా మారింది.

## ఉర్కొండ మండల కేంద్రంలోఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

● ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి





బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి

**మిడ్జిల్, జూన్ 02, (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉర్కొండ మండల కేంద్రంలో బిజెపి కార్యాలయంలో మంగళవారం ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఉర్కొండ బిజెపి అధ్యక్షులు జాతీయ పతాకాన్ని ఎగురవేసి తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం సాధన కోసం అనేక మంది చేసిన త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. జడ్చర్ల నియోజకవర్గం ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, ఉపసర్పంచ్ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ డి. జానకి





**మిడ్జిల్, జూన్ 02 (నేటి దర్శిని మహబూబ్‌నగర్ జిల్లా బ్యూరో):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు అధికారి (ఎస్పీ) డి. జానకి, ఐపీఎస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసు అధికారులు, సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం అన్ని రంగాల్లో విశేష అభివృద్ధి సాధిస్తూ దేశంలో ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రగతిలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. ప్రజలకు మరింత చేరువై బాధ్యతాయుతంగా సేవలు అందించడం ప్రతి పోలీసు అధికారికి ముఖ్య కర్తవ్యమని సూచించారు. మహిళల భద్రత, యువతలో చైతన్యం, ప్రజా సంక్షేమం, సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం వంటి అంశాల్లో పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రగతికి ప్రతి ఒక్కరూ తమ



వంతు బాధ్యతను నిర్వర్తిస్తూ ముందుకు సాగాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీలు వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, బాలాజీ, ఏఓ రుక్మిణీభాయ్, ఆర్ఐలు కృష్ణయ్య, నగేష్, అశోక్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వాడియాల గ్రామపంచాయతీ ఆవరణలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు..

● తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ పోరాట ఫలితమే ప్రత్యేక రాష్ట్రం

● గ్రామ సర్పంచ్ టి. చంద్రయ్య గౌడ్



**మిడ్జిల్, జూన్ 02, (నేటి దర్శని ప్రతినిధి):** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మిడ్జిల్ మండలంలోని వాడియాల గ్రామపంచాయతీ ఆవరణ లో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ టి చంద్ర గౌడ్ మాట్లాడుతూ.... జూన్ 2, 2014... తెలంగాణ చరిత్రలో స్వర్ణాక్షరాలతో లిఖించబడిన మహోన్నతమైన రోజు దశాబ్దాల పాటు సాగిన ఉద్యమం, లక్షలాది మంది ప్రజల ఆకాంక్షలు, విద్యార్థుల ఆత్మబలిదానాలు, యువత పోరాటాలు, ఉద్యోగుల ఉద్యమాలు, రైతుల త్యాగాలు ఫలించి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా అవతరించింది.తెలంగాణ సాధన కోసం వేలాది మంది ఉద్యమకారులు జైళ్లకు వెళ్లారు. అనేక మంది యువకులు తమ ప్రాణాలను సైతం అర్పించారు. వారి త్యాగాలు, ప్రజల అచంచల సంకల్పం, నిరంతర పోరాట స్ఫూర్తి లేకపోతే తెలంగాణ రాష్ట్రం సాధ్యమయ్యేది కాదు. తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన ప్రతి అమరవీరుడు తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ఈ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం లో గ్రామ పంచాయతీ సభ్యులు, గ్రామ పెద్దలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా కిడ్జీ ప్రీ-స్కూల్‌లో అడ్మిషన్లు ప్రారంభం

● బిజెపి జాతీయ నాయకులు పేరాల శేఖర్ జి



**కర్మన్ ఘాట్, జూన్02 (నేటి దర్శిని):** కర్మన్‌ఘాట్‌లోని బైరామల్‌గూడ ప్రాంతంలో ఉన్న కిడ్జీ ప్రీ-స్కూల్ 2026-27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమైనవి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు పేరాల శేఖర్ .జి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ ప్రాంతంలో కిడ్స్ జోన్ రావటం ఎంతో సంతోషదాయకమని అన్నారు. అనంతరం యాజమాన్యం నిర్వాహకులు వినయ్ రెడ్డి, రాకేష్, మాట్లాడుతూ, ప్లేగ్రూప్, నర్సరీ, జూనియర్ కేజీ, సీనియర్ కేజీ తరగతుల్లో ప్రవేశాలు కొనసాగుతున్నట్లు యాజమాన్యం తెలిపింది. పిల్లల సృజనాత్మకత, వ్యక్తిత్వ వికాసం, ప్రాథమిక విద్యాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ నాణ్యమైన విద్యను అందిస్తున్నామని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ ప్రీ-స్కూల్ దుర్గానగర్ కాలనీ సమీపంలోని మాధవనగర్, రోడ్ నెం.1, కర్మన్‌ఘాట్ ప్రాంతంలో ఉంది. అడ్మిషన్లకు సంబంధించి మరిన్ని వివరాల కోసం 98497 21222 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాధవ నగర్ కాలనీ అధ్యక్షులు ముదిరాజ్ గోపాల్ బిఆర్ఎస్ మాజీ డివిజన్ అధ్యక్షులు చీర శ్రీనివాస్ మరియు దుర్గా నగర్ కాలనీ అధ్యక్షులు వంగ జగన్నాథ్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు పూర్వం వెంకటేష్, రామకృష్ణ చారి, వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## కమలానగర్‌లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**హయత్ నగర్, జూన్02 (నేటి దర్శిని):** ఉమ్మడి హయత్ నగర్ డివిజన్ పరిధిలోని కమలానగర్ సీనియర్ సిటిజన్ సంక్షేమ సంఘం మరియు మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో స్థానిక మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ ప్రాముఖ్యతను వివరిస్తూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలను స్మరించుకున్నారు. తెలంగాణ ప్రజల దశాబ్దాల ఆకాంక్షలు, త్యాగాలు మరియు ఉద్యమాల ఫలితంగానే రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. అలాగే తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన విద్యార్థులు, యువత, ఉద్యోగులు, ప్రజాసంఘాలు మరియు ఉద్యమకారుల సేవలను కొనియాడారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను అర్పించిన అమరవీరుల ఆశయాలను సాకారం చేస్తూ తెలంగాణను అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి పథంలో నడిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి , మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు పూలమ్మ, మరియు ఇతర సభ్యులు, కాలనీవాసులు, మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం శుభాకాంక్షలు



**మహేశ్వరం, జూన్02 (నేటి దర్శిని):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మాజీమంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పట్లోల్ల సబితా ఇంద్రారెడ్డి ఆదేశానుసారం జి.హెచ్.యం.సి సర్కిల్-16 పరిధిలోని జిల్లెలగూడ లలితా నగర్ చౌరస్తాలో స్వాగత్ గ్రాండ్ ఎదురుగా బి.ఆర్.యస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన మీర్ పేట్ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ ఆర్కల కామేష్ రెడ్డి విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం సమర్పించి అనంతరం తెలంగాణ స్వరాష్ట్ర సాధన ఉద్యమకారుడు యాదగిరిచే బి.ఆర్.యస్ పార్టీ జెండాను ఎగురవేయడం జరిగింది అనంతరం మీర్ పేట్ చౌరస్తాలో పార్టీ జెండాను ఎగురవేసి జిల్లెలగూడ చందన చెరువు కట్ట పైన గల అమరవీరుల స్థూపం దగ్గరకు చేరుకొని తెలంగాణ రాష్ట్ర సాధనలో అసువులు బాసిన అమరవీరులకు నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ప్రజాప్రతినిధులు ఆర్కల భూపాల్ రెడ్డి,సిద్దాల లావణ్య బీరప్ప,పద్మ అంజయ్య, లార్డ్స్ బీరప్ప, ధనలక్ష్మి రాజ్ కుమార్, దుర్గా దీప్ లాల్ చౌహాన్,అనిల్ కుమార్ యాదవ్, బొక్క రాజేందర్ రెడ్డి, బి.ఆర్.యస్ పార్టీ ముఖ్య నాయకులు దిండు భూపేష్ గౌడ్,గోపి యాదవ్,సుదర్శన్ రెడ్డి,సిరూర్ బాలరాజ్,జటావత్ శ్రీను నాయక్,నాయకులు పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి ,గోపి యాదవ్, సిద్దాల భరత్,అర్జున్, వెంకటేష్,శేఖర్ గౌడ్,యువ నాయకుడు మాచర్ల అవినాశ్, మహిళా అధ్యక్షురాలు జమాల్పూర్ సునీత బాల్ రాజ్, పంతంగి మాధవి, సూర్వి లత మరియు ఉద్యమకారులు పాల్గొన్నారు. ఇట్లు,శ్రీ ఆర్కల కామేష్ రెడ్డి, ఎక్స్ మీర్పేట్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు.

## శ్రీకాంత్ చారి త్యాగం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుంది: ఉప్పల శ్రీనివాస్ గుప్త..

● తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా శ్రీకాంత్ చారి విగ్రహానికి ఘన నివాళి



**ఎల్బీనగర్, జూన్ 2 (నేటి దర్శిని):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఎల్బీనగర్ రింగ్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన తెలంగాణ ఉద్యమ అమరవీరుడు శ్రీకాంత్ చారి విగ్రహానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను అర్పించిన అమరవీరుడు శ్రీకాంత్ చారి త్యాగం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో అమరవీరులు చేసిన త్యాగాలు, పోరాటాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడటానికి అనేక మంది ఉద్యమకారులు తమ జీవితాలను అంకితం చేశారని, వారి త్యాగాల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని ఆయన గుర్తుచేశారు. అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తూ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు, పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు మరియు అభిమానులు పాల్గొని శ్రీకాంత్ చారి విగ్రహానికి నివాళులర్పించారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**నాగోల్ జూన్02 (నేటి దర్శిని):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నాగోల్ డివిజన్ పరిధిలోని జైపూరి కాలనీ మరియు ఇతర ప్రదేశాల్లో జాతీయ జెండాతో పాటు బీఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించిందని, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం విశేషంగా కృషి చేసిందని పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ప్రతి తెలంగాణ బిడ్డకు గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చెరుకు సంగీత ప్రశాంత్ గౌడ్,సీనియర్ నాయకులు ఆనంతుల రాజిరెడ్డి,అధ్యక్షులు తూర్పటి చిరంజీవి,రంగేశ్వరి,సతీష్ యాదవ్,సుధాకర్ చారి,పల్లె సీతారాములు, ఈశ్వరయ్య, ఉమ,లక్ష్మి,రేవంత్ గౌడ్,శివ,శ్యామ్ సుందర్,శ్రీనివాస్ రెడ్డి,రమేష్,శంకర్,నర్సింహా చారి మరియు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి




**మన్సూరాబాద్, జూన్ 2 (నేటి దర్శిని):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని లెక్చరర్స్ కాలనీ డివిజన్ పరిధిలోని వీరన్నగుట్టలో ఘనంగా నిర్వహించిన వేడుకల్లో ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు జక్కిడి రఘువీర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యమకారులతో కలిసి ఎమ్మెల్యే జాతీయ జెండాతో పాటు బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం విశేషంగా కృషి చేసిందన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ప్రతి తెలంగాణ బిడ్డకు గర్వకారణమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు టంగుటూరి నాగరాజు, జగదీశ్ యాదవ్, సీనియర్ మహిళా నాయకురాలు సింగిరెడ్డి మల్లీశ్వరి రెడ్డి, డివిజన్ మహిళా అధ్యక్షురాలు కోసనం ధనలక్ష్మి వెంకట్ రెడ్డి, చంద్రారెడ్డి, రాంచంద్ర రెడ్డి, కేకేఎల్ గౌడ్, పరమేష్ గౌడ్, అనిల్ కుమార్, బాలరాజ్, రవి, నర్సింహ యాదవ్, నాగార్జున రెడ్డి, పుణ్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆకాష్ జూనియర్ కాలేజ్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



శ్రీ ఆకాష్ జూనియర్ కళాశాల ఆవరణలో



మిడ్జిల్ చైతన్య భారతి హై స్కూల్ ఆవరణలో

● పాల్గొన్న కరస్పాండెంట్ వై.రాజేందర్ రెడ్డి

**మిడ్జిల్ , జూన్ 02,( నేటి దశని ప్రతినిధి):** హైదరాబాద్ పట్టణంలోని చంపపేట్ కాలనీలో శ్రీ ఆకాష్ జూనియర్ కాలేజ్ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ వై.రాజేందర్ రెడ్డి కార్యాలయం దగ్గర జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు..ఇట్టి కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్ బృందం పాల్గొన్నారు, అదేవిధంగా మిడ్జిల్ మండల కేంద్రంలోని చైతన్య భారతి హై స్కూల్ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో జాతీయ జెండా ఆవిష్కరించిన మాజీ కార్పొరేటర్ పవన్ కుమార్





**కొత్తపేట, జూన్ 2 (నేటి దర్శిని):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తపేట డివిజన్ పరిధిలోని న్యూ నాగోల్‌లో డివిజన్ అధ్యక్షుడు మంచి రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొత్తపేట మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విద్యార్థులు, యువత, మహిళలు సహా అన్ని వర్గాల ప్రజలు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోట్లాది ప్రజల ఆకాంక్షల ఫలితమని పేర్కొన్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలంటే ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని అన్నారు. యువతకు నాణ్యమైన విద్య, మెరుగైన ఉపాధి అవకాశాలు, రైతుల సంక్షేమం, మహిళల సాధికారత, మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రం కూడా సమగ్ర అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని ఆకాంక్షించారు. అనంతరం తెలంగాణ ఉద్యమ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమం అనంతరం 'అమ్మ పేరు మీద ఒక మొక్క' కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా, డివిజన్ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గుర్రంపోడులో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**గుర్రంపోడు, జూన్ 2 (నేటి దర్శిని):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గుర్రంపోడు మండల కేంద్రంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల మాజీ బీఆర్ఎస్ అధ్యక్షుడు నాగులవంచ తిరుపతిరావు మండల సీనియర్ నాయకులు, కార్యకర్తల సమక్షంలో జాతీయ జెండా, బీఆర్ఎస్ పార్టీ జెండాలను ఆవిష్కరించి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ పంపించిన ప్రతిజ్ఞను చేయించారు. ఈ సందర్భంగా నాగులవంచ తిరుపతిరావు మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో 14 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యమ ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు. తెలంగాణ సాధన కోసం పోరాడిన బీఆర్ఎస్ పార్టీ పదేళ్లపాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో తెలంగాణకు ఎలాంటి అన్యాయం జరిగినా ప్రజల తరఫున పోరాడేది బీఆర్ఎస్ పార్టీనేనని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ హోదాల్లో పనిచేసిన మాజీ ప్రజాప్రతినిధులు, మండల సీనియర్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు, ఉద్యమకారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు అండగా పిట్టలగూడెం సర్పంచ్ సునీత జగదీశ్వర్ రెడ్డి..


● ఆర్థిక సహాయం అందజేత





**గుర్రంపోడు, జూన్ 2(నేటి దర్శిని):** గుర్రంపోడు మండలంలోని పిట్టలగూడెం గ్రామ సర్పంచ్ సూదిని సునీత జగదీశ్వర్ రెడ్డి గ్రామంలోని బాధితులను పరామర్శించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్న బుషిపాక యాదమ్మను ఆమె నివాసంలో కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిత్యావసర ఖర్చులు, వైద్య చికిత్స కోసం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదేవిధంగా ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన నాలుగో వార్డు సభ్యుడు పోలే రాకేష్‌ను పరామర్శించి, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వైద్య చికిత్సకు అవసరమైన సహాయంగా ఆర్థిక సాయం అందజేశారు. ఆపద సమయంలో తమను పరామర్శించి ఆర్థికంగా ఆదుకున్న సర్పంచ్ సునీత జగదీశ్వర్ రెడ్డికి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మారపాక అంబేద్కర్, వార్డు సభ్యులు పెరిక లలిత రాజశేఖర్, పాలడుగు పవన్, గ్రామ కార్యదర్శి జగదీష్, గ్రామ ప్రముఖులు కట్ట నరసింహ, పోలే నారాయణ, పెరిక సుధాకర్, బొమ్మరబోయిన శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# యూట్యూబ్‌ను షేక్ చేస్తున్న 'ది జర్నీ ఆఫ్ పెద్ది' వీడియో




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, జానీ కపూర్ జంటగా దర్శకుడు బుచ్చిబాబు సన దర్శకత్వంలో రూపుదిద్దుకున్న భారీ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'పెద్ది'. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందించిన ఈ చిత్రం జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలవుతున్న నేపథ్యంలో, చిత్ర యూనిట్ తాజాగా విడుదల చేసిన 'ది జర్నీ ఆఫ్ పెద్ది' వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. శ్రేయాస్ మీడియా ద్వారా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ స్పెషల్ వీడియోలో సినిమా అనౌన్స్‌మెంట్ చేసినప్పటి నుంచి, షూటింగ్ విశేషాలు, ప్రమోషన్స్ వరకు ఈ చిత్రం క్రియేట్ చేసిన సంచలనాన్ని అద్భుతంగా చూపించారు.రామ్ చరణ్ రగ్గడ్ లుక్, బుచ్చిబాబు సన మార్క్ ఎమోషన్స్ ఈ సినిమాపై మొదటి నుంచీ భారీ హైప్‌ను క్రియేట్ చేయగా, ఆ అంచనాలన్నింటినీ ఈ వీడియోలో కళ్లకు కట్టినట్లు చూపించారు. ముఖ్యంగా ఏఆర్ రెహమాన్ స్వరపరిచిన మ్యూజికల్ సెన్సేషన్ 'చికిరి చికిరి' సాంగ్ మేకింగ్ విజువల్స్, ఇన్స్టాగ్రామ్ రీల్స్, షార్ట్స్ ఏ రేంజ్‌లో వైరల్ అయ్యాయో ఇందులో ప్రత్యేకంగా హైలైట్ చేశారు. అలాగే ఇటీవల మే 23న భోపాల్‌లో జరిగిన గ్రాండ్ మ్యూజికల్ మరియు ప్రీ-రిలీజ్ ఈవెంట్ విజువల్స్, అక్కడ రామ్ చరణ్, జానీ కపూర్, డైరెక్టర్ బుచ్చిబాబు, ఏఆర్ రెహమాన్ లతో కూడిన చిత్ర యూనిట్ చేసిన సందడి ఈ వీడియోలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. రామ్ చరణ్ ఈ చిత్రంలో క్రికెటర్, రన్నర్, మరియు పెహల్వాన్ వంటి మల్టిపుల్ స్పోర్ట్స్ అవతార్స్‌లో కనిపించనుండగా, కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ, బొమన్ ఇరానీ కీలక పాత్రలు పోషించారు. వృద్ధి సినిమాస్ నిర్మించిన ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పిస్తున్నారు. ఈ గురువారం (జూన్ 4) న థియేటర్లలో 'పెద్ది' జాతర ఎలా ఉండబోతుందో ఈ 'జర్నీ వీడియో' చూస్తేనే అర్థమవుతోంది.





# ఆకట్టుకుంటున్న రష్మిక, షాహిద్ కపూర్ 'కాక్‌టెయిల్ 2' ట్రైలర్!




బాలీవుడ్ స్టార్ హీరో షాహిద్ కపూర్, స్టార్ హీరోయిన్లు కృతి సనన్, రష్మిక మందన్న ప్రధాన పాత్రల్లో రాబోతున్న చిత్రం కాక్‌టెయిల్ 2. జూన్ 19న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమా ట్రైలర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. 2012లో సైఫ్ అలీ ఖాన్, దీపికా పదుకొణె, డయానా పెంటీ కాంబినేషన్‌లో వచ్చి సూపర్ హిట్ 'కాక్‌టెయిల్' సినిమాకు ఇది సీక్వెల్‌గా వస్తోంది. హోమి అదజానియా దర్శకత్వం వహించిన ఈ చిత్రం, ఇటలీలోని అందమైన లోకేషన్ల నేపథ్యంలో స్నేహం, ప్రేమతో కూడిన ఒక కాంప్లికేటెడ్ ట్రయాంగిల్ లవ్ స్టోరీగా ఈ సినిమా రాబోతుంది. ఈ ట్రైలర్ చూస్తుంటే రష్మిక -- షాహిద్ ప్రేమికుల కనిపిస్తుండగా కృతి సనన్ స్నేహితురాలిగా కనిపించబోతుంది. అయితే స్నేహంతో మొదలైన వీరి ప్రయాణం ఎలాంటి కాంప్లికేటెడ్ లవ్ ట్రయాంగిల్‌గా మారుతుంది అనేది సినిమా కథ. ఈ ట్రైలర్‌లో ఫస్ట్ పార్ట్‌లోని సూపర్ హిట్ సాంగ్ తుమ్ హీ హో బంధు రీమిక్స్ వెర్షన్ పాత జ్ఞాపకాలను గుర్తుచేస్తూ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. దినేష్ విజన్, లవ్ రంజన్, ప్రమిత ఆర్ విజన్, అంకుర్ గార్గ్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రీతమ్ సంగీతం అందిస్తున్నారు.

# 'పెద్ది' కథ పడి లేచిన మనిషిది: బుచ్చిబాబు



దర్శకుడు బుచ్చిబాబు 'పెద్ది' గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇది కేవలం ఒక ఆటగాడి కథ కాదని, చుట్టూ ఉన్నవారిని మార్చే కథ అని తెలిపారు. అలాగే ఇది పడి లేచిన మనిషి కథ అంటూ పేర్కొన్నారు. ఈ సినిమా కోసం ఐదేళ్ల గ్యాప్ తీసుకున్నానని, రామ్ చరణ్ తన కథను ఎలాంటి మార్పులు లేకుండా అంగీకరించడం గొప్ప విషయమని ఎమోషనల్ అయ్యారు. సినిమా అవుట్‌పుట్‌పై నమ్మకం వ్యక్తం చేస్తూ, తాను 100 సార్లు చూసినా చివరి 40-50 నిమిషాలు ఎమోషనల్ అవుతానని చెప్పారు.




# నా వ్యక్తిగత జీవితంలోకి తొంగి చూడొద్దు..

## -రూమర్లపై త్రిష పరోక్ష కౌంటర్!

కోలీవుడ్ స్టార్ హీరో, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్,ప్రముఖ నటి త్రిష కృష్ణన్ గురించి గత కొంతకాలంగా సోషల్ మీడియాలో అనేక రకాల ప్రచారాలు జరుగుతున్నాయి. వీరిద్దరి మధ్య ప్రత్యేక బంధం ఉందంటూ వస్తున్న పుకార్లు అభిమానులు, నెటిజన్లలో పెద్ద చర్చకు దారితీశాయి. ముఖ్యంగా విజయ్ వ్యక్తిగత జీవితానికి సంబంధించిన వార్తలు వెలుగులోకి వచ్చిన తర్వాత ఈ రూమర్ల తీవ్రత మరింత పెరిగింది. అయితే ఈ ప్రచారాలపై అటు విజయ్ గానీ, ఇటు త్రిష గానీ ఇప్పటివరకు ప్రత్యక్షంగా స్పందించింది లేదు. కానీ తాజాగా త్రిష సోషల్ మీడియాలో చేసిన ఒక పోస్ట్ మాత్రం ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. తన వ్యక్తిగత జీవితంపై జరుగుతున్న చర్చలకు పరోక్షంగా సమాధానం ఇచ్చినట్లుగా ఆమె పోస్టు ఉండటంతో నెటిజన్లు దానిపై ఆసక్తికరంగా స్పందిస్తున్నారు.త్రిష తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ప్రశాంతంగా నిద్రిస్తున్న తన పెంపుడు కుక్క ఫోటోను షేర్ చేసింది. ఆ ఫోటోకు జత చేసిన క్యాప్షన్ అందరి దృష్టిని ఆకర్షించింది. "నా విషయాల్లో ముక్కు పెట్టడానికి నేను అనుమతించే ఒకే ఒక్క ముక్కు ఇదే" అంటూ ఆమె రాసుకొచ్చింది. ఈ వ్యాఖ్యను చాలా మంది సోషల్ మీడియాలో తన గురించి వస్తున్న రూమర్లకు ఇచ్చిన కౌంటర్‌గా భావిస్తున్నారు. త్రిష ఎవరినీ నేరుగా ఉద్దేశించి మాట్లాడకపోయినా, తన వ్యక్తిగత జీవితంపై నిరంతరం చర్చలు చేసే వారికి ఇది గట్టి సందేశమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సెలబ్రిటీల వ్యక్తిగత విషయాలపై అనవసర ఊహాగానాలు, సోషల్ మీడియా ట్రోలింగ్ పెరుగుతున్న నేపథ్యంలో త్రిష ఈ విధంగా స్పందించడం చర్చనీయాంశంగా మారింది. ఇటీవల త్రిష చేసిన ప్రతి సోషల్ మీడియా పోస్ట్ అభిమానుల మధ్య వైరల్ అవుతుండగా, ఈ తాజా పోస్ట్ కూడా భారీగా షేర్ అవుతోంది. కొందరు ఆమె ధైర్యాన్ని ప్రశంసిస్తుంటే, మరికొందరు ఇది రూమర్లకు ఇచ్చిన సూటి సమాధానమని వ్యాఖ్యానిస్తున్నారు. మొత్తానికి, త్రిష తన వ్యక్తిగత జీవితంపై వస్తున్న ప్రచారాలను పెద్దగా పట్టించుకోకుండా తనదైన శైలిలో స్పందించింది. ఈ పోస్ట్‌తో అయినా ఆమె గురించి జరుగుతున్న ఊహాగానాలు తగ్గుతాయా లేదా అన్నది చూడాల్సి ఉంది.


Published and Owned By Katta Hima Pavani Published at H.No:4-8-301/34SP, Sathya Nagar Colony, Hayath Nagar, Ranga Reddy, Telangana-501505. Printed at Smilys Online 6-7-48, Vanasthalipuram Shopping Complex, Ranga Reddy District, Telangana-500070, Editor: Katta Hima Pavani, PRGI NO: TGTEL/25/A0471, Phone: 94920 33365